నేటిధాత్రి ®
నిష్పక్షపాత వార్తకు నిజరూపం
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES
వరంగల్ బుధవారం 01-09-2021 సంపుటి : 17 సంచిక : 127 పేజీలు : 10 రూ॥ 5.00

## 24 గంటల్లో 338 మందికి పాజిటివ్



2లో..

## కనిపిస్తున్న మూడోముప్పు సూచనలు



2లో..

# నాయకుల నారాజ్!






- నియోజకవర్గ బాధ్యుల నోటిదురుసు!
- బాధ్యతగా ప్రచారం చేయని నాయకులు
- పెత్తనానికి పోయి ప్రేమగా మాట్లాడడం మరిచారా..?
- బాధ్యులమన్న సంగతి మర్చిపోతున్న ఇంచార్జీలు
- స్దానిక నాయకులకు విలువివ్వని వైనం
- కార్యకర్తలను కలుపుకుపోండని అధిష్టానం ఆదేశాలు
- మీరు వచ్చిన పని గుర్తెరిగి ప్రవర్తించాలనే వాదన
- హుజూరాబాద్‌లో ఇంచార్జీల తీరులో మార్పు కోరుకుంటున్న స్థానిక కార్యకర్తలు
- కమలాపూర్‌లో జరిగిన ఘటన చర్చనీయాంశం
- ఇంటలిజెన్స్‌ను తప్పుతోవ పట్టించారనే ఆరోపణలు



కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విశ్లేషణ కర్త)
8297779999,9908658888

**హైదరాబాద్,నేటిధాత్రి:** ఎంత పెద్ద పడవైనా మునిగిపోవడానికి చిన్న చిల్లు చాలు. ఇది తెలిసి తెరాస నాయకులు తెలుసుకుంటే ఎంతో మంచిది. ఓ వైపు పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర ఆర్ధిక శాఖ మంత్రి హరీష్‌రావులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని హుజూరాబాద్‌లో తెరా సకు తిరుగులేదని నిరూపిం చేం దుకు అహర్నిషలు కృషి చేస్తున్నారు. కాని ప్రచారం కోసం, స్థానిక నాయకుల సమన్వయం కోసం, వారిని ముందుండి నడిపించడం కోసం వచ్చిన కొందరు ఇన్‌చార్జులు అనుసరిస్తున్న తీరుతో కార్యకర్తలు మనోవేధనకు గురౌతున్నారు. కొందరు ఇన్‌చార్జులు తాము పెత్తనం చేయడానికి వచ్చినట్లు వ్యవహరిస్తున్న తీరు పార్టీకి తీరని నష్టం చేకూర్చే ప్రమాదం వుంది. ఇది పార్టీ పెద్దలదాకా వెళ్లకుండా మళ్లీ అదే ఇన్‌చార్జులు ప్రయత్నం చేయడంతో అసలు ఏం జరుగుతుందో అర్థం కాక పార్టీ నేతలు గందరగోళానికి గురౌతున్నారు. తాము అవమానాలు ఎదుర్కొంటూ కూడా పార్టీకి నష్టం జరగొద్దని మనసులో మధన పడుతూ స్థానిక నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం పనిచేస్తున్నారు. అలాంటివారిని ప్రోత్సహించాల్సిందిపోయి, పెత్తనం చేయాలనుకోవడం

## పార్టీ జెండా పండుగను ఘనంగా నిర్వహిద్దాం



- సమన్వయంతో ముందుకు సాగలని పిలుపు
- పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నవారికే కమిటీలో చోటు
- రాజధానిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు
- తెరాస పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:** సెప్టెంబర్ 2న జరిగే పార్టీ జెండా పండగను ఘనంగా నిర్వహిద్దాం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాలలోని వార్డుల్లో పార్టీ జెండాను ఎగురవేసి పార్టీ కార్యక్రమాలను ప్రారంభించాలని కోరారు. ఇవాళ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ రాష్ట్ర కార్యవర్గం, పార్టీ సర్పంచులతో కేటీఆర్ టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పార్టీ సంస్థగత నిర్మాణంపైన కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.

**సమన్వయంతో ముందుకెళ్లాలి..**

సెప్టెంబర్ రెండో తేదిన జరిగే పార్టీ జెండా పండగ కార్యక్రమానికి గ్రామ,వార్డులో పరిధిలో పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరూ వచ్చేలా సమాచారం అందించి సమన్వయం చేసుకోవాలన్నారు. అదే రోజు ఢిల్లీలో పార్టీ కార్యాలయ భవనానికి సీఎం కేసీఆర్ శంకు స్థాపన చేయనున్నారు. దీంతో పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఆ కార్యక్రమానికి హాజరవుతారు. ఈ క్రమంలో స్థానిక నాయకత్వం పార్టీ జెండా పండుగ విజయవంతానికి కృషి చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ నియోజకవర్గ ఇంఛార్జిలు, సీనియర్ నాయకులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ఈ జెండా పండగ తర్వాత కమిటీల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాలని కేటీఆర్ సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 12వ తేదీ వరకు గ్రామపంచాయతీలు, వార్డు కమిటీల ఏర్పాటు చేయాలన్నారు. సెప్టెంబర్ 12 నుంచి 20వ తేదీ వరకు మండల, పట్టణ కమిటీల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.

2లో..

## పాఠశాలల ప్రారంభానికి ప్రభుత్వ నిర్ణయం

- రెసిడెన్షియల్, సాంఘిక సంక్షేమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ పాఠశాలలు మినహా అన్ని ప్రారంభం
- హై కోర్టు ఆదేశాల మేరకు ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ తరగతులకు అనుమతి
- పాఠశాలలు విధ్యార్ధులను ఇబ్బంది పెట్టొద్దు
- ఆదేశాలు జారీ చేసిన విద్యాశాఖ



**హైదరాబాద్,నేటిధాత్రి:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తెరువాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెసిడెన్షియల్, సాంఘి సంక్షేమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ పాఠశాలలు మినహా మిగతా పాఠశాలలను కొవిడ్ నిబంధనల మేరకు తెరిచేందుకు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ తరగతులకు అనుమతి ఇచ్చింది. ప్రత్యక్ష బోధనపై విద్యార్థులను పాఠశాలలు బలవంతపెట్టొద్దని ప్రభుత్వం ఆదేశించింది. ఆన్‌లైన్, ప్రత్యక్ష బోధన అంశంపై పాఠశాలలదే

2లో..

## ప్రత్యక్ష భోధనపై హైకోర్టు స్టే

- బోధనా విధానంపై విధ్యాసంస్థలదే నిర్ణయం
- మార్గదర్శకాలపై విస్తృత ప్రచారం చేయండి
- గురుకులాలు , హాస్టళ్ల భోదనపై స్టే
- విచారణ 4కి వాయిదా వేసిన కోర్టు




2లో..

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ విద్యాసంస్థల్లో ప్రత్యక్ష బోధనపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రత్యక్ష బోధనకు రావాలని విద్యార్థులను బలవంతం చేయొద్దు అని కోర్టు సూచించింది. ప్రత్యక్ష తరగతులు హాజరుకాని విద్యార్థులపై చర్యలు తీసుకోవద్దు. ప్రత్యక్ష తరగతులు నిర్వహించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవద్దు అని ప్రభుత్వానికి కోర్టు సూచించింది. ఆన్‌లైన్ లేదా ప్రత్యక్ష బోధనపై విద్యా సంస్థలే నిర్ణయించుకోవచ్చు అని కోర్టు తెలిపింది. ప్రత్యక్ష బోధన నిర్వహించే పాఠశాలలకు వారం లోగా మార్గద

## వాస్తవాలను వెలికితీసేందుకు అక్షరమే ఆయుధం

### నేటిధాత్రి నర్సంపేట డివిజన్ కార్యాలయం ప్రారంభం

- హాజరైన నేటిధాత్రి అధినేత కట్టా రాఘవేందర్ రావు,
- డైరెక్టర్ శివ సుబ్రహ్మణ్యం మున్సిపల్ చైర్మన్ రజనీ కిషన్



**నేటిధాత్రి,నర్సంపేట:** సమాజంలోని వాస్తవాలను వెలికి తీసేందుకు అక్షరమే ఆయుధంగా మారుతుందని నేటిధాత్రి సీఈవో, చైర్మన్ కట్టా రాఘవేందర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మంగళవారం నేటిధాత్రి దినపత్రిక, టీవీ ఛానల్ డివిజన్ కార్యాలయాన్ని నేటిధాత్రి సీఈవో, చైర్మన్ కట్ట రాఘవేందర్ రావు డివిజన్ ఇన్చార్జి కందుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో డైరెక్టర్ కట్టా శివ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ చైర్మన్ గుంటీ రజనీ కిషన్‌లతో కలిసి ప్రారంభం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రజల పక్షాన నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ బిర్రు కుమార్ స్వామి, వరంగల్ జిల్లా ప్రతినిధి తడుక రమేష్ గౌడ్, టీఆర్ఎస్ ఎన్నారై అధికార ప్రతినిధి శానబోయిన రాజ్ కుమార్, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్,ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్ , తిమ్మంపేట సర్పంచ్ విద్యాసాగర్ గౌడ్, నర్సంపేట జర్నలిస్టులు, అమర్, తాల్లపెల్లి చంద్రమౌళి గౌడ్, ఆగారపు స్వామి , జగదీశ్వర్ ,కుమార్, ప్రదీప్ కుమార్,శీలం రమేష్, దుగ్గొండి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోర్నాల రమేష్, కార్యదర్శి రౌతు హరికృష్ణ, పరుపాటి రఘోత్తంరెడ్డి, గుత్తి ముక్కుల విజేందర్,నేటిధాత్రి దినపత్రిక హనుమకొండ ప్రతినిధి హుస్సేన్,భూపాలపల్లి జిల్లా ప్రతినిధులు చంద్రమౌళి, తిరుపతి, మిన్నుభాయ్,నల్లబెల్లి, చెన్నారావుపేట నెక్కొండ ఖానాపురం మండలాల విలేకరులు పెరుమాండ్ల రాజ్ కుమార్ గౌడ్ యాదగిరి , మధు ,ప్రవీణ్, రవి,నితిన్ గౌడ్ లతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆత్మహత్యలకు కేసిఆరే కారణం




- ఏడేళ్లుగా కల్వకుంట్ల కుటుంబ పాలనలో ప్రజలు సతమతం
- ఉత్తమాటలైన కేసిఆర్ హామీలు
- ఆత్మహత్యలు వద్దు ...పోరాటమే ముద్దు
- నిరుద్యోగ నిరాహార ధీక్షలో షర్మిళ

**సిద్దిపేట,నేటిధాత్రి:** ఉద్యోగాలు రాక వందలాది మంది యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని.. అవన్నీ కేసీఆర్ హత్యలే అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఉద్యోగం రాలేదనే కారణంతో గజ్వేల్ నియోజకవర్గం అనంతరావుపల్లిలో ఆత్మహత్య చేసుకున్న కొప్పు రాజు కుటుంబాన్ని మంగళవారం షర్మిల పరామర్శించారు. అనంతరం ప్రజ్ఞాపూర్ శివారులోని గుండన్నపల్లి గ్రామంలో ఒక రోజు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొన్న కొప్పు రాజు.. ప్రస్తుతం ఉద్యోగం రాక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ఐదేళ్ల వైఎస్సార్ పాలనలో రైతులు రాజులు కావాలనుకున్నారని చెప్పారు. తాలిబన్ల చేతుల్లో ఆఫ్ఘాన్‌లు చిక్కుకున్నట్లు.. ఏడేళ్లుగా తెలంగాణ ప్రజలు కల్వకుంట్ల వారి చేతుల్లో చిక్కుకుని, ఆగమౌతున్నారని తెలిపారు. హుజూరాబాద్ ఎన్నికల్లో నిరుద్యోగులంతా నామినేషన్లు వేయాలని.. వారికి వైఎస్సార్ టీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఖాళీగా ఉన్న 1.91 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటికో ఉద్యోగం.. లేదంటే నిరుద్యోగ భృతి ఇస్తామన్న కేసీఆర్.. మాట నిలబెట్టుకోవాలన్నారు. కేసీఆర్ పాలనలో

2లో..

## అభ్యర్ధిత్వానికి దరఖాస్తుల ఆహ్వానం

- సెప్టెంబర్ 5 సాయంత్రం 5 గంటల వరకు సమయం
- నేటి ఉదయం 10 గంటల నుండి దరఖాస్తుల స్వీకరణ
- ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్



2లో..

**హైదరాబాద్,నేటిధాత్రి:** హుజురాబాద్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్నవారు గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి సెప్టెంబరు5 సాయంత్రం 5 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తు చేసుకునేవారు రూ.5 వేల డీడీ తీయాల్సి ఉంటుందని చెప్పారు. సెప్టెంబరు 6న పీసీసీ బృందం ఆశావహులను ఇంటర్వ్యూ చేసి

## కేసిఆర్ గెలిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా



2లో..

- నేను గెలిస్తే కెసిఆర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తాడా.?
- ఈటల సవాల్

**కరీంనగర్ జిల్లా,జమ్మికుంట, నేటిధాత్రి:** హుజూరాబాద్ నియో జకవర్గంలో జరిగే ఉప ఎన్నికలో తెరాస అభ్యర్థి గెలిస్తే తాను రాజకీ యాల నుండి తప్పుకుం టానని... ఒకవేళ తాను గెలిస్తే.. ముఖ్యమంత్రి కేసీఆర్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయ్యాలని మాజీ మంత్రి, భాజపా నేత ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామ పరిధిలోని కాపులపల్లిలో మంగళవారం సమావేశం నిర్వహించిండు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాపుల పల్లిలో ఉన్నవారు పేరుకే రెడ్డిలు కానీ.. వారికి కూడా చాలా బాధలు ఉన్నాయన్నారు. ఈ ఊర్లో ఐదారు కుటుంబాలు బాగా ఇబ్బందుల్లో ఉన్నారని తెలిసింది. వారినందరిని ఆదుకుంటానన్నారు.

నేటిధాత్రి

# కేసిఆర్ గెలిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా

మొదటిపేజి తరువాయి

హరీష్ రావు, నేను మంచి మిత్రులం. ఆయన ఇప్పుడు నా మీద మాట్లాడుతున్నాడు కానీ.. మేము ఎన్నో సమస్యలు సీఎం దృష్టికి తీసుకువచ్చినా... కెసిఆర్ వాటిని పట్టించుకోలేదన్నారు. నేను తప్పు చెయ్యలేదు. కెసిఆర్‌కి కళ్ళు మండి నన్ను తీసివేసిండన్నారు. కెసిఆర్ ధర్మంతో గొక్కున్నాడు. పతనం తప్పదన్నారు. నేను మధ్యలో వచ్చిన్నా.. తెలంగాణ ఉద్యమంలో ఎక్కువ అరెస్ట్ అయ్యింది నేనే అని చెప్పారు. రాజీనామా చేయమని అడిగితే.. మొఖం మీద కొట్టి వచ్చిన అని అన్నారు. ఈటల రాజేందర్ రాజీనామా చేస్తే ఎన్ని వచ్చినాయి. ఇంకా.. చాలా వస్తాయన్నారు. నా ముఖం అసెంబ్లీలో కనిపించద్దు అనే కసిగా.. కెసిఆర్ పని చేస్తున్నాడని తెలిపారు. వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఈటల రాజేందర్ దద్దమ్మ కాదు.. పని చేతకానివాడు కాదు.. అయి ఉంటే... ఇంత అభివృద్ధి జరిగేది కాదన్నారు. చెక్ డ్యాంలు కట్టడం వల్ల ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మారిందన్నారు. 18 ఎండ్ల అనుబంధం కేసిఆర్, తెరాస వాళ్ళతో ఉంది కాబట్టే.. వారి గురించి ఎక్కువ మాట్లాడలేక పోతున్నా అన్నారు. కానీ... దమ్ముంటే రండి.. కెసిఆర్ లేదా హరీష్ ఎవరు పోటీ చేస్తారో రండి తేల్చుకుందాం. ప్రజాస్వామ్య బద్ధంగా కొట్లడదాం. నేను ఓడిపోతే రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటా... మీరు ఓడిపోతే సీఎం పదవికి రాజీనామా చెయ్యాలి అని సవాలు విసిరినా.. సిద్ధమా అని మరోసారి అడుగుతున్నా. దీపం ఆరిపోయే ముందు ఎక్కువ వెలుతురు ఇస్తుంది అన్నట్టు తెరాస ఆరిపోయే దీపం అన్నారు. ఉద్యకారుల ఉసురు కొట్టుకుంటుందన్నారు. తెరాస వారికి కళ్ళు నెత్తికెక్కినాయన్నారు. నేను ఉన్నంత వరకు ప్రజల కోసం కొట్లడతా.. పదవుల కోసం పెదవులు మూయనన్నారు. నేను మీ బిడ్డను, మీ గౌరవం పెంచినవాడను, నన్ను నిండు మనసుతో ఆశీర్వదించండి. పువ్వు గుర్తుకి ఓటు వేయండని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మారుమూల్ల కొమురయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ జెండా పండుగను ఘనంగా నిర్వహిద్దాం

మొదటిపేజి తరువాయి

సెప్టెంబర్ 2 వ తేదీ తర్వాత జిల్లా కార్యవర్గాల ఎంపిక, జిల్లా అధ్యక్షుల ఎంపికను స్థానిక ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నాయకత్వం సమన్వయం చేసుకొని ప్రకటిస్తుందని కేటీఆర్ తెలిపారు. జిల్లా కార్యవర్గాల ఎంపిక తర్వాత రాష్ట్ర కార్యవర్గాన్ని పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటిస్తారని కేటీఆర్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు, నూతన జిల్లా కార్యవర్గాలను పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమన్వయం చేసుకుని ప్రకటిస్తారన్నారు.

### పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నవారికే కమిటీలో చోటు

పార్టీ కమిటీల కూర్పు విషయంలో కేటీఆర్ పలు సూచనలు చేశారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికే ఈ కమిటీలలో చోటు ఉంటుందన్నారు. పార్టీ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కచ్చితంగా 50 శాతం ఉండాలని, లేకుంటే అయా కమిటీలు చెల్లవన్నారు. పార్టీ అనుబంధ కమిటీలతో పాటు గ్రామ, మండల స్థాయి పార్టీ సోషల్ మీడియా కమిటీ ఏర్పాటుకు సూచనలు చేశారు. ముందుగా మండల కమిటీలు పూర్తి చేసిన తర్వతా గ్రామ స్థాయి సోషలు మీడియా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని కమిటీల్లో మహిళా కార్యకర్తలకు తగిన చోటు కల్పించాలని కేటీఆర్ సూచించారు.

### రాజధానిలో ప్రత్యేక సమావేశం

హైదరాబాద్ నగర విస్తృతి, జనాభా, ఇక్కడి పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యేక నగర సమావేశం ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. నగరంలో బస్తీ కమిటీ, డివిజన్ కమిటీలను ఏర్పాటు చేస్తామని, ఈ కమిటీల ఏర్పాటులో నగర ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జిలు, కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, రాష్ట్రస్థాయి నాయకత్వం ఈ విషయంలో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతారన్నారు. సెప్టెంబర్ తొలి వారంలో హైదరాబాద్ నగర ప్రత్యేక సమావేశం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# అభ్యర్థిత్వానికి దరఖాస్తుల ఆహ్వానం

మొదటిపేజి తరువాయి

10న ఏఐసీసీకి నివేదిక అందజేస్తుందని, ఆ తర్వాత అధిష్ఠానం అభ్యర్థిని ఖరారు చేస్తుందని చెప్పారు. పీసీసీ బృందంలో భట్టి విక్రమార్క, దామోదర రాజనరసింహా, పొన్నం ప్రభాకర్, జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబుతో పాటు వరంగల్ డీసీసీ ప్రెసిడెంట్ నాయిని రాజేందర్‌రెడ్డి, కరీంనగర్ డీసీసీ ప్రెసిడెంట్ సత్యనారాయణ ఉంటారని చెప్పారు.

నిజాం ఆస్తుల విషయాన్ని తెరమీదకు తీసుకొచ్చి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మతకల్లోలాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మహేశ్ ఆరోపించారు. సంస్థానాలను, రాజాభరణాలు రద్దు చేసిన ఘనత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి చెల్లుతుందని గుర్తు చేశారు. గత ఏడేళ్లుగా మోదీ సర్కార్‌కు నిజాం ఆస్తులు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇదంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఆడుతున్న డ్రామా అని మండిపడ్డారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని అధికార తెరాసను ప్రశ్నించారు. ప్రజా సంగ్రామ యాత్ర ఎవరి కోసం చేస్తున్నారని అన్నారు. పెట్రోలు , డీజిల్ , గ్యాస్ ధరలు పెంచి ప్రజా సంగ్రామ యాత్రలు చేస్తున్నారా? అని మహేశ్ ఎద్దేవా చేశారు.

# 24 గంటల్లో 338 మందికి పాజిటివ్

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 73,207 నమూనాలను పరీక్షించగా.. 338 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో ఇప్పటివరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్య 6,58,054కి చేరింది. తాజాగా కరోనా మహమ్మారితో ఒకరు మృతి చెందారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 3,873కి పెరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం 5,864 యాక్టివ్ కేసులు ఉన్నట్లు వైద్యారోగ్యశాఖ బులిటెన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రికవరీ రేటు 98.48 శాతం కాగా.. మరణాల రేటు 0.58 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 84 కేసులు నమోదైనట్లు తెలిపింది.

# కనిపిస్తున్న మూడోముప్పు సూచనలు

మొదటిపేజి తరువాయి

**దిల్లీ,నేటిధాత్రి:** గత కొంతకాలంగా కరోనా థర్డ్‌వేవ్‌పై ఆందోళనలు వినిపిస్తున్నాయి. సెప్టెంబర్, అక్టోబర్‌లో థర్డ్‌వేవ్ రానుందనే నివేదికలు వెలువడుతున్నాయి. అక్టోబర్‌లో మూడోముప్పు గరిష్ఠస్థాయికి చేరుకోవచ్చని కేంద్రం నేతృత్వంలోని కమిటీ గతంలోనే వెల్లడించింది. ఈ క్రమంలో ఐసీఎంఆర్‌కు చెందిన అంటువ్యాధుల నిపుణుడు డాక్టర్ సమిరన్ పాండా పలు కీలక విషయాలు వెల్లడించారు. సెకండ్ వేవ్ తీవ్రత పెద్దగా లేని రాష్ట్రాల్లో ప్రస్తుతం కరోనా కేసులు పెరుగుతున్నాయని సమిరన్ పాండా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ట్రెండ్ థర్డ్‌వేవ్ ప్రారంభ సంకేతాలను చూపుతుందని హెచ్చరించారు. 'సెకండ్‌వేవ్ ప్రారంభ దశలో అనేక రాష్ట్రాలు ఆంక్షలు విధించడంతో పాటు టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేశాయి. అలాగే దిల్లీ, మహారాష్ట్ర పరిస్థితుల నుంచి నేర్చుకున్నాయి. ఈ కారణాలతో ఆ రాష్ట్రాల్లో సెకండ్ వేవ్ అంత తీవ్రతను చూపలేదు. అయితే, ఇప్పుడు మూడోముప్పునకు అక్కడ అవకాశం ఉంది. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో పెరుగుతోన్న కేసులు కూడా ఈ పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి' అని ఆయన అభిప్రాయపడ్డారు. కొవిడ్ కేసుల సంఖ్య, గత రెండు దఫాల్లో వైరస్ విజృంభణ ఆధారంగా థర్డ్‌వేవ్‌పై సిద్ధంకావాల్సి ఉందన్నారు. అలాగే ఈ సమయంలో పలు రాష్ట్రాలు విద్యాసంస్థల పునఃప్రారంభంపై ఆలోచనలు చేస్తున్నాయి. దీనిపై పాండా స్పందించారు. 'ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది, బస్సు డ్రైవర్లు, కండక్టర్లు అందరూ టీకాలు పొందాల్సి ఉంది. అలాగే కొవిడ్ నియమావళిని పాటించాలి. సెకండ్ వేవ్‌తో తీవ్ర ప్రభావానికి గురైన రాష్ట్రాలు పాఠశాలలను తెరవచ్చు. అదే సమయంలో వైరస్ ఉధృతిని అంతగా చవిచూడని రాష్ట్రాలు మాత్రం క్రమంగా పాఠశాలలు తెరవడంపై దృష్టిసారించాలి' అని సూచించారు. అలాగే జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలుగో సీరోసర్వే ప్రకారం.. 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు వైరస్ బారినపడినట్లు స్పష్టమైందన్నారు. పెద్దలకంటే కొంచెమే తక్కువ కాబట్టి, అనవసర భయానికి గురికావొద్దని చెప్పారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో మూడోముప్పునకు అవకాశం ఉందని ఎస్‌బీఐ నివేదిక, కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేసిన కమిటీ గతంలోనే వెల్లడించాయి. మరోపక్క పండుగల సీజన్ ప్రారంభమైంది. ఈ సమయంలో కొవిడ్ నియమావళిని నిర్లక్ష్యం చేస్తే.. సూపర్ స్ప్రెడర్ ఘటనలు వెలుగుచూస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గత 24 గంటల వ్యవధిలో 30 వేల కొత్త కేసులు వెలుగుచూడగా.. 350 మంది ప్రాణాలు కోల్పోయారు.

కనిపిస్తున్న మూడోముప్పు సూచనలు

# నాణ్యత లోపంతో కూలిన డ్రైనేజీ



ఇల్లంతకుంట,నేటిధాత్రి: మండలంలోని అనంతారం గ్రామంలో గత ఆరు నెలల క్రితమే నిర్మించిన డ్రైనేజీ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్ తో పంచాయతీ అధికారులు కుమ్మక్కై తూ.. తూ మంత్రాంగా పర్యవేక్షించడం పట్ల దాదాపు నాలుగు లక్షల రూపాయలు నీటిలో మునిగి దుర్వినియోగం కావడం జరిగింది. కాంట్రాక్టర్ నాణ్యత పాటించకుండా గ్రామంలో ఏర్పడ్డ ప్రతిమ కంపెనీ కి చెందిన క్రషర్ ద్వారా ఉచితంగా వచ్చిన డస్ట్ ను ఇసుకకు బదులుగా వాడటం వల్లనే మోరి కూలిపోవడం జరిగిందని గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గ్రామ పంచాయతీ నిధులను ఈ రాజన్ దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్ గ్రామ సర్పంచ్ అధికారుల పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు

# నాయకుల నారాజ్!

మొదటిపేజి తరువాయి

సరైంది కాదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది.

### చల్లా అనుచరుడి నిర్వాకంతో నిరాశలో కార్యకర్తలు

ఈ నెల 24న కమలపూర్ మండల కేంద్రంలో స్థానిక నాయకుడు, మాజీ ఎంపిటిసి. కుమార స్వామి ఓ వంద మంది యువకులతో కలిసి, ఇంటింటికి బొట్టు కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఇంటింటి ప్రచారం చేస్తూ, పరిస్థితిని మరింత అంచనా వేసుకోవచ్చన్నది వారి భావన. అయితే కమలాపూర్ ఇన్‌ఛార్జిగా వున్నటువంటి పరకాల ఎమ్మెల్యే అనుచరుడైన కందికొండ శ్రీనివాస్ అనే తెరాస నాయకుడు చేసిన పనికి అక్కడి కార్యకర్తలు ఎంతో మనస్థాపం చెందినట్లు తెలుస్తోంది. ఇన్‌చార్జిలంటే బస చేసిన దగ్గరనుంచి నేరుగా వచ్చే వీలుంటుంది. కాని స్థానిక నాయకులకు పది మందిని పోగేసుకొని, కార్యకర్తలను వెంట తీసుకొని రావడానికి కాస్త సమయం పడుతుంది. స్థానిక నాయకుడైన కుమారస్వామి కార్యకర్తలను తీసుకొని రావడనికి కాస్త ఆలస్యమైంది. మేం వచ్చి అరగంట అయినా ఇంకా మీరు ప్రచారానికి రాకుండా గడ్డి పీకుతున్నారా? అంటూ కుమార స్వామిపై శ్రీనివాస్ రెడ్డి చిందులు తొక్కడం పెద్ద చర్చనీయాంశమౌతుంది. కార్యకర్తలు, నాయకులు అంటే పార్టీలోగాని, ఇన్‌చార్జిలకు బానిసలు కాదు. కూలీ వాళ్లు అసలే కాదు. అది మర్చిపోయి, చిర్రుబుర్రులాడుతుండడం స్థానిక కార్యకర్తలను అవమానించడమే అవుతుంది. ప్రచారానికి వచ్చిన వారు ఎంతో సమన్వయంతో మెలగాల్సిందిపోయి, స్థానిక నాయకులను గడ్డిపీకుతున్నారా? అంటూ అంత మందిలో శ్రీనివాస్ రెడ్డి మాటలు తూలడం కుమారస్వామికి, కొందరు కార్యకర్తలను మనస్తాపానికి గురిచేసింది. సుమారు వంద మంది కార్యకర్తలను తోడుకొని వచ్చిన స్థానిక సీనియర్ నాయకుడు కుమారస్వామిని అంత మంది యువకుల మధ్య శ్రీనివాస్ రెడ్డి కోపగించుకోవడం యువకులు జీర్ణించుకోలేకపోయారు. సహజంగా స్థానికంగా వుండే నాయకుడే ఆ యువతకు ఎంతో స్ఫూర్తిగా వుంటుంటారు. అలాంటి నాయకుడిని ఇన్‌చార్జిల పేరుతో వచ్చిన వాళ్లు సంయమనం కోల్పోయి నోరు జారడాన్ని తప్పుపడుతున్నారు. ఇలా దూషిస్తుంటే కార్యకర్తలు ఎలా ప్రచారం చేస్తారన్న సోయి లేకుండా కొందరు ప్రవర్తిస్తున్నారట. ఇది పార్టీ పెద్దల దాకా వెళ్లకపోవడంతో, మనస్తాపానికి గురైన వారి గురించి ఆలోచించేవారు లేకుండాపోతున్నారు. ఇప్పటికీ ఈ విషయం పార్టీ పెద్దల దృష్టికి వెళ్లలేదు. ఇంటలిజెన్స్ ఈ విషయాన్ని పెద్దలకు చేరవేయకుండా శ్రీనివాస్‌రెడ్డి మేనేజ్ చేయడం జరిగిందంటున్నారు. అసలు క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఇలా కెలుక్కుంటూ పోతే, కలుపుకుపోయేవారు కూడా పనిచేయకుండా పోతారు.

### ఒకనాడు ఈటెల ...నేటి ఈటలకు తేడాలు

ఈటెల గెలుపుకోసం ఒకనాడు పనిచేసిన కుమారస్వామి, ఇప్పుడు ఈటెలను ఎలాగైనా ఓడించాలన్న కసితో వున్నారు. ద్వితీయ శ్రేణిని ఎదగకుండా చేసి, పార్టీలో తమకు గుర్తింపు రాకుండా చేసి, పదవుల పందేరంలో తన అనుయాయులను అందలం ఎక్కించిన ఈటెల అంటే చాల మంది కార్యకర్తల్లో, నాయకుల్లో అసహనం వుంది. వారంతా ఎలాగైనా మళ్లీ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు, తెరాస జెండా ఎగరవేసేందుకు, కారుకు ఎదులేదని నిరూపించేందుకు పనిచేస్తున్నారు. వారు చేస్తున్న కసరత్తు పెద్దలదాకా చేరడం లేదు. ఇది మంచి పరిణామం కాదు. నేటిధాత్రి కుమారస్వామితో మాట్లాడి ప్రచారం ఎలా చేస్తున్నారంటే కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. మరో దుబ్బాక కాకుండా నియోజకవర్గం మొత్తం నాయకులు ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని చెప్పారు. అందుకోసం అనుసరించే వ్యూహాలు సత్ఫలితాలనిస్తాయన్న భావనతో వున్నట్లు చెప్పారు. అంతగా పార్టీకోసం పనిచేస్తున్నవారిని ఇన్‌చార్చిలపేరుతో వచ్చిన వారు దూషించడం సరైంది కాదు.

### సమన్వయం కొరవడుతోందా అనే అనుమానంలో శ్రేణులు

కుమార స్వామి విషయంలో జరిగిన సంఘటన 24న జరిగితే ఇప్పటి వరకు ఆయనతో మాట్లాడిన పార్టీ పెద్దలు లేరు. కనీసం పరకాల ఎమ్మెల్యే కూడా ఆయనను కలిసి జరిగిందేదో జరిగింది, మనసులో పెట్టుకోవద్దని చెప్పింది లేదు. మిగతా ఇన్‌చార్జిలు ఎవరూ...కూడా పట్టించుకుంటున్నది లేదు. కేవలం పెత్తనం చేయడానికే ఇన్‌చార్జిలు అంటే పార్టీ కార్యకర్తలకు మరింత మనస్తాపానికి గురవడమే అవుతుంది. ఏదైనా ఆదిలోనే తుంచేయాలి. పార్టీ కోసం పనిచేస్తున్నవారని మరింత కలుపుకుపోతూ, వారిలో స్ఫూర్తి నింపుతూ సాగాలి. పార్టీ స్థానిక నాయకులకు ఎంతో గౌరవం ఇస్తున్నట్లు కనిపించాలి. కాని పెత్తనం చేస్తామంటే పార్టీ నేతలు మనోభావాలు దెబ్బతినడమే అవుతుంది.

### ఇలాంటివి పునారావృతం జరక్కుండా చూసుకోవాలి?

ఓ పక్క మంత్రి హరీష్‌రావు అన్ని వర్గాల ప్రజలను మెప్పుకోసం, పార్టీ, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గురించి ప్రతి విషయాన్ని విడమర్చి చెబుతూ ప్రజల్లో వుంటున్నారు. ప్రచారం సాగిస్తున్నారు. ఎలాగైనా హుజూరాబాద్‌ను జారిపోకుండా చూసుకుంటున్నారు. కాని కొంత మంది ఇన్‌చార్జిలు చేస్తున్న పెత్తనం, పార్టీకి తీరని నష్టం చేకూర్చే ప్రమాదాన్ని తెచ్చిపెట్టేలా వుంది. వెంటనే అలాంటి వారిని ప్రచార బాధ్యతలనుంచి తప్పించడమే మేలని కార్యకర్తలు కోరుతున్నారు.

### వాస్తవిక పరిస్థితులపై చేరని ఇంటిలిజెన్స్ నివేదికలు

పార్టీ పరంగా హుజూరాబాద్‌లో పరిస్థితి ఎలా వుంది? ప్రజలు ఏమనుకుంటున్నారు? నాయకుల తీరు ఎలా వుంది? ఇన్‌ఛార్చిలు ఏం చేస్తున్నారన్న పూర్తి విషయాలు, వివరాలు పార్టీ పెద్దలకు, ముఖ్యులకు చేరడం లేదన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. వాస్తవాలను కొంత మంది ఇన్‌చార్చిలు ఏమార్చేలా చేస్తున్నారు. ఇది పార్టీకి మంచిది కాదు. ఎక్కడ లోపాలున్నాయో తెలిస్తేనే, వాటిని సరిదిద్దుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. మరింత శ్రద్ధ తీసుకునేందుకు వీలౌతుంది. అది కాకుండా జరుగుతున్న విషయాలను చెప్పకుండా, నిజాలను తొక్కిపెట్టి, పార్టీని మభ్యపెట్టేంకు చూడడం సరైందికాదు. పైగా కొందరు ఇన్‌చార్జులు తూతూ మంత్రంగా ప్రచారానికి వచ్చి, పర్యవేక్షకులుగా వ్యవహరిస్తున్నారట. అలాంటివారి వల్ల నష్టమే తప్ప, లాభం వుండదు. పైగా నాయకుల్లో, కార్యకర్తల్లో జోష్ తగ్గుతుంది. పెద్ద నాయకులే కష్టపడి ప్రచారం సాగిస్తున్నారని తెలిస్తే, కార్యకర్తలు స్ఫూర్తిపొంది మరింత జోష్‌తో పనిచేసే అవకాశం వుంటుంది. కాని హొటళ్లలో బస చేస్తూ, నివేదికలు తయారు చేస్తూ, అసలు నిజాలు దాచే ఇన్‌చార్జులతో జాగ్రత్త అని పార్టీనాయకులు కోరుతున్నారు. ఏది ఏమైనా కుమార స్వామికి జరిగినటు వంటి ఇబ్బంది మరే నాయకుడికి జరగొద్దు. మరే కార్యకర్త ఇబ్బంది పడొద్దు. పార్టీలో ఇలా జరుగుతోందన్న సంగతి తెలిస్తే, అవతలి వారికి ఇదొక అవకాశం మారుతుంది. అలాంటి ఉచ్చుకు అవకాశం ఇవ్వకండి. సమన్వయం, సామరస్యం...వ్యూహాత్మక అడుగులతో ప్రచారం సాగించండి.

# పాఠశాలల ప్రారంభానికి ప్రభుత్వ నిర్ణయం

మొదటిపేజి తరువాయి

నిర్ణయమని పేర్కొంది. పాఠశాలలు అనుసరించాల్సిన విధివిధాలను రూపొందించాలని ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు ఆదేశాలిచ్చింది. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఎస్‌ఓపీలపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో విద్యాశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రత్యక్ష భోధనపై హైకోర్టు స్టే

మొదటిపేజి తరువాయి

ర్శకాలు జారీ చేయాలని విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇక పాఠశాలలు పాటించాల్సిన మార్గదర్శకాలపై విస్తృతం ప్రచారం చేయాలని హైకోర్టు చెప్పింది.

### గురుకులాలు, హాస్టళ్లలో ప్రత్యక్ష బోధనపై హైకోర్టు స్టే

గురుకులాలతో పాటు మిగతా హాస్టళ్లలో ప్రత్యక్ష బోధనపై హైకోర్టు స్టే విధించింది. గురుకులాలు, విద్యాసంస్థల వసతిగృహాలు తెరవద్దని హైకోర్టు ఆదేశించింది. గురుకులాలు, హాస్టళ్లలో వసతులపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రత్యక్ష బోధనపై పరస్పర విరుద్ధ లాభనష్టాలు ఉన్నాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. రాష్ట్రంలో కొవిడ్ తీవ్రత ఇంకా కొనసాగుతోంది. సెప్టెంబరు లేదా అక్టోబర్ నెలలో మూడో దశ పొంచి ఉందని హెచ్చరికలు వస్తున్నాయని కోర్టు పేర్కొంది. విద్యాసంస్థలు తెరవకపోతే విద్యార్థులు నష్టపోతున్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రెండింటిని సమన్వయం చేసి చూడాలి అని కోర్టు సూచించింది. విచారణను అక్టోబరు 4కి కోర్టు వాయిదా వేసింది.

# ఆత్మహత్యలకు కేసిఆరే కారణం

మొదటిపేజి తరువాయి

రాష్ట్రంలో నిరుద్యోగుల శాతం నాలుగింతలు పెరిగిందని చెప్పారు. 12వందల మంది విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ వచ్చిందన్నారు. బంగారు తెలంగాణ అంటూ.. అప్పులు, చావుల తెలంగాణగా మార్చారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో దళితులపై 800 శాతం దాడులు పెరిగాయని తెలిపారు. హుజురాబాద్‌లో ఎన్నికలు రాగానే.. కేసీఆర్‌కు దళితులు బంధువులయ్యారని ఎద్దేవా చేశారు. దళితులకు దళితబంధు ఇవ్వడానికి.. ప్రభుత్వ భూములు అమ్మారని చెప్పారు. ఇప్పుడు పేదలకు పేద బంధు ఇవ్వడానికి ఏం అమ్ముతారని షర్మిల ప్రశ్నించారు.

# పాలకుర్తిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుక



**పాలకుర్తి:(జనగామ) నేటిధాత్రి:** పట్టణ కేంద్రంలో ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి మరుసటి రోజున కృష్ణుడు పుట్టిన సందర్భంగా యాదవులు గుడివాడ చౌరస్తానందుగల కోనేరు ప్రక్కనగల పంచగుళ్ల ముందు ఘనంగా నిర్వహించడం ఆనవాయితి.గత సంవత్సరంల మాదిరిగానే మంగళవారం సాయంత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్తానమునుండి పద్మశాలీకులస్తులు స్వామివారితో శావతీసుకొనిరాగా పాలకుర్తి పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న పాల్గొనగా ఘనంగా నిర్వహించారు.ఒక పెద్ద పొడవైన ఇనపస్తంబానికి గ్రీస్ పూసి పెద్ద గొల్లతో సహా యాదవులు అంతా పాల్గొనగా స్తంభాన్ని పాకి పైన పెట్టినటువంటి దేవస్థానం వారు ఇచ్చిన 1116 రూపాయల కానుకను కత్తుల సోమన్న తీశారు.తదుపరి ఉట్టిని కట్టిన తోరణాన్ని తీసుకొని ఊరంతా తిరుగుతూ ఉట్టీలను కొడుతూ చిన్నా పెద్దా ఊరి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగా సంబరంగా వేడుక జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈఓ బి లక్ష్మీప్రసన్న,సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య,ఆలయ అర్చకులు దేవగిరి రమేష్ శర్మ(డీవీఆర్ శర్మ),పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,పద్మశాలీలు చిలుకమారి ఉప్పలయ్య,చిలుకమారి నమ్మయ్య,పెదర్థారి సోమశేఖర్,చిదురాల ఎల్లయ్య,కాటబట్టిని రమేష్,పెనుగొండ రమేష్,చిలుకమారి సోమేశ్వర్,యాదవ కులస్తులు కత్తుల యాకయ్య,కత్తుల రాంచందర్,సలేంద్ర శ్రీనివాస్, సలేంద్ర ఎల్లయ్య,కత్తుల ఎల్లయ్య,కత్తుల రాజేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి పల్లె, పట్టణంలో గులాబీ జెండా ఎగరాలి : మంత్రి సత్యవతి



**హైదరాబాద్ ,నేటిధాత్రి:** సెప్టెంబర్ 2న రాష్ట్రంలోని ప్రతి, పల్లె, పట్టణంలో గులాబీ జెండా గుండెలనిండుగా ఎగరాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. 20 సంవత్సరాల కిత్రం జలదృశ్యం నుంచి కేసీఆర్ నేతృత్వంలో గుప్పెడు మందితో కలిసి ఒక్క అడుగుతో ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర సమతి ప్రస్థానం.. 20 ఏళ్ల విజయవంతమైన ప్రయాణంలో 2న ఢిల్లీలో పార్టీ కార్యాలయ శంకుస్థాపన సందర్భంగా సగర్వంగా టీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేయబోతున్నదన్నారు. ఒకప్పుడు ఏ అస్థిత్వం కోసం ఢిల్లీ వీధుల్లో తెలంగాణ సమాజం గుండె చప్పుళ్లు ప్రతిధ్వనించాయో.. ఇప్పుడు అవే వీధుల్లో మన ఆత్మగౌరవ పతాకం ఆకాశమంత ఎత్తుకు ఎగురబోతున్నదన్నారు.2001లో ఉద్యమ పార్టీగా ప్రస్థానం ప్రారంభించి, ఉద్యమ లక్ష్యమైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధించడంతో పాటు ప్రజల అభిమానాన్ని పొంది సీఎం కేసీఆర్ నాయకత్వంలో పార్టీ రెండుసార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. గత ఏడేళ్లుగా సీఎం కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణ సాధనలో అనేక విజయాలు సాధించామని, దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ముందు వరుసలో నిలిచిందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి తదితర పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సెప్టెంబర్ 2న పల్లెలు, పట్టణాలలో టీఆర్ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వనిర్వహించి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సాహసోపేత పర్వతారోహణలకు సంపూర్ణ తోడ్పాటు అందిసా



**డెస్క్,నేటిధాత్రి:** దక్షిణాఫ్రికాలోని టాంజానియాలో గల కిలిమంజారో పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించిన మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, భూక్యా తండాకు చెందిన యశ్వంత్ ను, అతని తల్లిదండ్రులు, శిక్షకులను మంగళవారం రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ హైదరాబాద్, మంత్రుల నివాస ప్రాంగణంలోని తన నివాసంలో అభినందించి, సన్మానించారు. భవిష్యత్ లో ఇలాంటి సాహసోపేత పర్వతారోహణలకు సంపూర్ణ తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని, వారికి కావలసిన వసతులను, ఆర్థిక సహాయాన్ని చేస్తూ వారి లక్ష్యాలను నెరవేర్చడంలో దోహదపడుతుందన్నారు.కిలిమంజారో పర్వతం అధిరోహించడం కోసం లక్షన్నర రూపాయలు ఆర్థిక సాయం చేయడంతో యశ్వంత్, ఆయన కుటుంబ సభ్యులు నేడు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జమ్ము కాశ్మీర్ లేహ్ లడక్ ప్రాంతంలోని ఆరు వేల మీటర్ల ఎత్తయిన కహర్ డుమ్లా పర్వతశ్రేణిని, కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి రాష్ట్ర ప్రభుత్వ పతాకాన్ని ఎగురవేయడం పట్ల యశ్వంత్ ను మంత్రి సత్యవతి రాథోడ్ ఘనంగా సన్మానించారు.

నిష్పక్షపాత వార్తల నిజమైన పత్రం
నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
బుధవారం 01-09-2021

# వరద నీటిని మళ్లించడానికి తగు ఏర్పాట్లు చేయండి

➢14 వ డివిజన్ లోని ముంపు ప్రాంతాల్లో పర్యటన.

➢బల్దియా మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ ప్రతినిధి, నేటిధాత్రి:** వరద నీటిని మళ్లించడానికి తగు ఏర్పాట్లు చేయాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గత 2 రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలమయమైన ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. 14 వ డివిజన్ లోని లక్ష్మిగణపతి కాలనీ, మధురా నగర్, ఎస్.ఆర్.నగర్ ల లో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు మేయర్ కు వివరిస్తూ గతం లో కార్పొరేటర్ కోరినట్లు లక్ష్మిగణపతి కాలనీ లో 2 స్లాబ్ కల్వర్టులు నిర్మించడం వల్ల నీరు చెరువులోకి వెళుతుందని తెలపగా తక్షణమే నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. స్మార్ట్ సిటీ పథకం లో భాగంగా బాలాజీ నగర్ జంక్షన్ నుండి ఇరువైపులా డ్రైనేజీ లు నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్నాయని ఆయా పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. వర్షపు నీటి మళ్లింపునకు ప్రత్యేక మార్గం లేకపోవడం, ఎస్.ఆర్.నగర్ లో కూడా ఎలాంటి మార్గం లేకపోవడం వల్ల నీరు అస్తవ్యస్తంగా ప్రవహించడం జరుగుతుందని, సమీపం లోగల పెట్రోల్ బంక్ నుండి నీరు ఈ దిశ వైపు మల్లుతున్న దృష్ట్యా స్లాబ్ కల్వర్టులు, డ్రైనేజీల నిర్మాణం వల్ల ఒత్తిడి తగ్గి వర్షపు నీరు సవ్యంగా వెళ్ళడానికి అవకాశం ఉన్నందున వెంటనే 2 కల్వర్ట్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, సి.ఎం.హెచ్.ఓ.డా.రాజారెడ్డి, ఈ.ఈ.శ్రీనివాస్, డి ఈ రవి కుమార్, ఏ.ఈ.కృష్ణమూర్తి, కార్తీక్ రెడ్డి, సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# సిటి సెంటర్‌లను తలపిస్తున్న అక్రమ కట్టడాలు

▶▶బంజరులో అక్రమంగా కబ్జా చేసుకున్న 70 ఎకరాలను రెవెన్యూ ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు.?

▶▶ప్రభుత్వ భూమిలోని అక్రమ కట్టడాలను కూల్చి ప్రభుత్వ పథకాలకు ఉపయోగించడం లో వెనుకడుగు ఎందుకు.?

▶▶కలెక్షన్ టీం కనుసైగ ల్లోనే అధికారులా..? నోటీసులు జాప్యం, జారీ చేసిన నోటీసులపై చర్యలు ఎప్పుడు..?

▶▶40 మందికి నోటీసులు జారీ చేసాం కబ్జా భూమిపై విచారించి స్వాధీనం చేసుకుంటాం, తహసిల్దార్ .



**మహాదేవపూర్,నేటిధాత్రి:** అటవీ శాఖ తన భూములను ప్రకృతి వరమిచ్చే వృక్షాలను ఒకవైపు మరోవైపు తన భూములను ఎల్లవేళలా కన్నబిడ్డల్లాహొ కింది స్థాయి అధికారి నుండి పై స్థాయి అధికారి వరకు అటవీ భూములను సంరక్షించే క్రమంలో పడి ఉండటం జరుగుతుంది. ప్రభుత్వ పథకాలకు సైతం అటవీ శాఖ భూములు కేటాయించడంహొ హర్షణీయం కానీ ప్రభుత్వ పథకాలకు అవసరమయ్యే ఎటువంటి ప్రభుత్వ భూమి వందల ఎకరాల్లో ఉన్నప్పటికీ రెవెన్యూ శాఖ విధి నిర్వహణ నిర్లక్ష్యం వలన వందల ఎకరాల ప్రభుత్వహొ భూములను కలిగి ఉన్న గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకానికి ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండక పోవడం ఎన్నో అనుమానాలకు దారి తీస్తుంది. మహాదేవ్పూర్ గ్రామంలో600 బంజర్ లోని వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపుల 174 ప్రభుత్వ భూమి పెద్దమొత్తంలో ఉన్నప్పటికీ అక్రమ కట్టడాలు పెద్ద ఎత్తున భూమిని ఆక్రమించుకొని కబ్జాకు పాల్పడుతూ లక్షల రూపాల్లో విక్రయాలు చేసి కోట్ల రూపాయలను సొమ్ము చేసుకున్న అక్రమార్కులను రెవెన్యూ శాఖ తరపునుండి అలాగే గ్రామపంచాయతీ నుండి ఇప్పటివరకు చూసీచూడనట్టుగా వ్యవహరించడం ఈరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ఒక బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు కొరకు అటవీశాఖ కు సంబంధించిన పది ఎకరాల భూమి లో ఈ పథకం అమలు చేయడం రెండు వందల ఎకరాల ప్రభుత్వ భూమి కలిగి ఉన్న ఇప్పటికీ అటవీ శాఖ భూమి ప్రభుత్వ పథకానికి అమలుకు నోచుకోని అంటే అధికారులు ప్రజల ప్రభుత్వ వైపు తమ విధులు నిర్వహిస్తున్నారు ఆ లేక అక్రమార్కులను అండగా నిలుస్తున్నారు అన్నది దీన్ని బట్టి అర్థమవుతోంది.

## సిటీ సెంటర్ ల తలపిస్తున్న అక్రమ కట్టడాలు:



పేదవాడు గూడు లేక ఎన్నో అవస్థలు పడుతూ ప్రభుత్వం నుండి గుంటూరు భూమి ఈనాటికైనా దక్కుతుందన్న ఆశతో ఉన్న గ్రామస్తులు ఒకవైపు అయితే మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతూ వాటికి మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల్లో అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది. కానీ మహాదేవపూర్ మండల కేంద్రంలో పేద ప్రజలకు ఇవ్వాలన్న లేదా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలన్నా మండల కేంద్రంలో పెద్ద మొత్తంలో సర్వే నంబర్ 600 బంజరు లో పెద్ద ఎత్తున 174 ఎకరాల ప్రభుత్వ భూమి కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకానికి ఇతర శాఖ నుండి భూమి తీసుకోవాల్సిన అవసరం తీసుకొచ్చేలా అధికారుల తీరుపై మండల కేంద్రంతో పాటు మండలానికి సంబంధించిన ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి పెద్ద మొత్తంలో ఉన్నప్పటికీ అధికారుల పరోక్ష అధికారుల అండదండలు ఉండి వందల ఎకరాలు ఆక్రమించుకుంటే ఇక పేద ప్రజలు లు ప్రభుత్వ పథకాలకు ప్రభుత్వ భూమి ఎలా ఉంటుందని గ్రామ ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అలాగే మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వైపు ఉన్న ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు చేపట్టి రహదారికి ఇరువైపులా బహుళ అంతస్తుల నిర్మించి వాటిలో లక్షల రూపాయలను సొమ్ము చేసుకోవడం పేదవాడికి అందాల్సిన ప్రభుత్వ భూమిలో పంచాయతీ చట్టానికి నోచుకోకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడంతో మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని సిటీ సెంటర్ లాహొ తలపిస్తున్నాయి.

## బంజరు లో అక్రమంగా కబ్జా చేసుకున్న 70 ఎకరాలను రెవెన్యూ ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు.?

మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి సర్వే నంబర్ 600 బంజరు లో 174 ఎకరాల ప్రభుత్వ భూమి పి కలిగివున్నప్పటికీ వాటిలో ప్రస్తుతం 70 ఎకరాల్లో మండలం తో పాటు ఇతర జిల్లాకు చెందిన వ్యక్తులు కొనుగోలు చేయడంతోపాటు మరికొందరు ప్రభుత్వ భూమి కదా అని తమకు తెలిసిన నాయకుల ప్రోత్సాహంతో రెండు గంటల నుండి 10 గంటల వరకు ఆక్రమించుకొని హద్దులను వేసుకుని ఉండటం జరిగింది. ఆ భూముల్లో కూడా అక్రమ కట్టడాలను నిర్మించే ప్రయత్నం జరుగుతుంది. పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని ఉన్నప్పటికీ రెవెన్యూ శాఖ వాటిపై దృష్టి పెట్టకపోవడం వెనుక కారణం ఏమిటి అని ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కబ్జాకు గురైన ఉన్న పెద్ద మొత్తం లోని ప్రభుత్వ భూమిని రెవెన్యూ శాఖ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ పథకాలను వాటిలో ఎందుకు ఉపయోగించడం లేదో మండల ప్రజలకు ఇప్పటివరకు అర్థం కావడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆక్రమించుకొని ఉన్న ప్రభుత్వ భూమి పై స్పందించి రెవెన్యూ అభినయంలో కి తీసుకునేందుకు ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వ పథకాలకు ఉ పయోగపడేలా చేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## ప్రభుత్వ భూమిలోని అక్రమ కట్టడాలను కూల్చిప్రభుత్వ పథకాలకు ఉపయోగించడం లో వెనుకడుగు ఎందుకు.?

600 బంజరు భూమిలో మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా ఏర్పాటుచేసిన 300 అక్రమ కట్టడాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పంచాయతీ రాజ్ చట్టానికి తూట్లు పొడుస్తూ ఈ పంచాయతీలో నమోదు కాకుండా పెద్ద మొత్తంలో కట్టిన అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ పథకాలకు ఆ యొక్క భూమిని కేటాయించడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని అది ఇప్పటివరకు అర్థం కావడం లేదు. 300 భవనాలు పంచాయతీ చట్టం అమలులోకి వచ్చినప్పటి నుండి ఈ భవనాలు ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఈ భవనాలు మాత్రం పంచాయతీ చట్టానికి నోచుకోకుండా పెద్ద ఎత్తున భవనాలను నిర్మించడం జరిగింది రాష్ట్రంలో పంచాయతీ చట్టం లో లేని ఈ భవనమైన అక్రమ నిర్మాణం లోకి తీసుకోవడం జరుగుతుంది అక్రమ నిర్మాణానికి సంబంధించిన కూల్చివేతపై పంచాయతీ రాజ్ చట్టం లో అక్రమ నిర్మాణం రుజువైతే వాటిని తక్షణమే కూల్చివేసి అధికారం స్థానిక మున్సిపాలిటీ గ్రామ పంచాయతీ కార్పొరేషన్లకు హక్కులను కల్పించడం జరిగింది. కానీ ఆరు వందల బంజర్ లో సర్వేనంబర్ కలిగి ఉన్న ప్రభుత్వ భూమిని ఈ పంచాయతీ లో నమోదుకు వీలు ఉండదు మరి ఈ పంచాయతీలో నమోదు కాకుండా విశాల భవనాలు ఎలా నిర్మించబడ్డాయి అనేది ఇప్పటి వరకు సందిగ్ధంలో నే ఉంది.

## కలెక్షన్ టీం కనుసైగ ల్లోనే అధికారులా..? నోటీసులు జాప్యం, జారీ చేసిన నోటీసులపై చర్యలు ఎప్పుడు..?

ప్రభుత్వ భూమి కబ్జా అక్రమ నిర్మాణాలు కొనసాగించడంలో కలెక్షన్ టీం కీలక పాత్ర పోషిస్తుందని గత కొన్ని రోజులుగా మండల కేంద్రంతో పాటు మండలంలో పెద్ద ఎత్తున ప్రతినోటా చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రజల్లో వచ్చిన కలెక్షన్ టీం వ్యవహారం నేటి ధాత్రి ప్రచురించడం కూడా జరిగింది ఇదే క్రమంలో మరో కొత్త చర్చలు కలెక్షన్ టీమ్ కు సంబంధించినవి బయటికి రావడం మండల ప్రజల్లో ఆశ్చర్యాన్ని నికి గురి చేస్తుంది. మండలంలోని అధికారులు అంతా కలెక్షన్ టీంకు సహకరిస్తున్నారని కలెక్షన్ టీం ఏ భూమిలో పథకాలు అమలు చేయాలో వారే నిర్ణయిస్తున్నారట వారు నిర్ణయించిన భూమిలోనే అధికారులు పథకాలను అమలుకు బదిలీ చేయడం జరుగుతుందట అని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలకు సంబంధించిన వార్తలు మండల కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా చర్చల్లోకి వచ్చినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు 600 బంజర లో అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేయడంలో జాప్యం చేయడం ఎన్నో అనుమానాలకు దారితీస్తుంది. అక్రమకట్టడాల కు సంబంధించి గ్రామపంచాయతీ నుండి ఇప్పటివరకు పలు అక్రమకట్టడాల కు సంబంధించిన వ్యక్తులను నోటీసులను జారీ చేయడం జరిగింది కానీ వాటికి సంబంధించిన చర్యలు గ్రామ పంచాయతీ ఎప్పుడు తీసుకుంటుందో అని గ్రామ ప్రజలు వేచి చూస్తున్నారు.

## 40 మందికి నోటీసులు జారీ చేసాం కబ్జా భూమిపై విచారించి స్వాధీనం చేసుకుంటాం, తహసిల్దార్

600 బంజరు ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు చేపట్టిన అక్రమ కట్టడాలు అలాగే మిగతా భూమి ఆక్రమణకు గురైన విషయం పై నేటిధాత్రి స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ను వివరణ కోరగా 600 బంజర్ లో అక్రమ నిర్మాణాలకు సంబంధించిన వారిపై అధికారుల నివేదికను పరిశీలించడం జరిగింది అని అక్రమకట్టడాల కు సంబంధించిన వ్యక్తులపై 40 మందికి నోటీసులు అందించడం జరిగింది,అలాగే బంజర్ లో అక్రమ కట్టడాలు కాకుండా మిగతా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని హద్దులు చేసిన వాటిపై వివరాలు సేకరించి ప్రభుత్వ భూమిని త్వరలో తమ ఆధీనంలోకి తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

# జెండా పండుగను జయప్రదం చేయాలి

సెప్టెంబర్ 02 న వాడ వాడల గులాబీ జెండా రెపరేపలాడాలి



**డెస్క్,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2న, నిర్వహించే టీఆర్ఎస్ పార్టీ జెండా పండుగను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు గంగుల కమలాకర్ ప్రజాప్రతినిధులకు మరియు టీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేడు మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ నియోజకవర్గంలోని నగర మేయర్ ,డిప్యూటీ మేయర్ ,కొత్తపల్లి చైర్మన్ కరీంనగర్ ,కొత్తపల్లి మండలాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు,కో ఆప్షన్, జడ్పిటీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన చరిత్ర కేవలం టీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. 2023 లో 100 సీట్లతో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పార్టీకోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రజాప్రతినిధులు కష్టపడాలని పిలుపునిచ్చారు.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి తెలంగాణలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని. 70శాతం ప్రజలు టిఆర్ఎస్ వైపే ఉన్నారని... ప్రభుత్వానికి పార్టీకి వారధిగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పునరు ద్ఘటించారు.. .ప్రజా ప్రతినిధులు..పార్టీ నాయకులతో సమన్వయం చేసుకొని వార్డు ,డివిజన్ ,గ్రామ కమిటీలను వేసుకోవాలని తెలిపారు.. నియోజకవర్గంలోని ..మున్సిపల్ కార్పోరేషన్ ,కొత్తపల్లి మున్సిపాలిటీ తో పాటు అన్ని గ్రామాలలో సెప్టెంబర్ 2న, జెండా పండుగను ఒక పండుగ వాతావరణం లో జరపడానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కేసీఆర్ నేతృత్వంలో ఒక ఉప్పెనలా మొదలైన టీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఈనాడు ఢిల్లీలో సైతం కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకునే స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణం అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు గులాబీ జెండాను ఎగురవేసి టీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి –హరిశంకర్ కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు,జడ్పీటీసీలు పురమల్ల లలిత– శ్రీనివాస్, పిట్టల కరుణ–రవీందర్ ఎంపీపీలు పిల్లి శ్రీలత–మహేష్ గౌడ్ ,తిప్పర్తి లక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా , మాజీ ఎంపీపీ వాసాల రమేష్ ,మాజీ జిల్లా కో–ఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్ ,కరీంనగర్ ,కొత్తపల్లి మండల అధ్యక్షులు కాసారావు శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ ప్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి,దుర్శేడ్ ఫ్యాక్స్ చైర్మన్ బల్మూరి ఆనందరావు కాశెట్టి శ్రీనివాస్ లు పాల్గొన్నారు...

# ఎస్సీసెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్నిక



**మల్హర్,నేటిధాత్రి:** ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలనుసారం గ్రామ శాఖ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఎన్ను కోవడం జరిగింది. మండలం లోని ని కొండం పేట గ్రామ ఎస్సి శాఖ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీ ను జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎస్సీ సెల్ కార్యవర్గంతో పాటు అధ్యక్షుని నియమి ంచడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా శనిగరం రమేష్ ఉపాధ్యక్షుడిగా ఇరుకు పోచయ్య ప్రధాన కార్యదర్శిగా అద్దూరి మల్లేష్ కోశాధికారిగా రొడ్డ శ్రీనివాస్ ను నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ నాగరాణి ప్రభాకర్ బెల్లంకొండ రాజేశ్వరరావు సీనియర్ నాయకులు సమ్మయ్య కాసిపేట కుమార్ శనిగరం బాబు శ్రీకాంత్ రాజయ్య తో పాటు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ శాఖ ఎస్సీ సెల్ కమిటీని ఏర్పాటు చేసి అధ్యక్ష కార్యవర్గంలో తమకు స్థానం కలిగించి ఎస్సీ సెల్ అభివృద్ధికి తోడ్పడే అందుకు సహకరించిన మాజీ మంత్రివర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అలాగే రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతంకి కొండపేట నూతన ఎస్సీ సెల్ గ్రామ శాఖ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది

# ఉద్యమాల సూరీడు ఆర్‌కృష్ణయ్య

జాతీయ ఉపాధ్యక్షుడు అలకుంట్ల ఎల్లయ్య



**కాజీపేట,నేటిధాత్రి:** ఉద్యమాల సూరీడు ఆర్.కృష్ణయ్య అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు అలకుంట్ల ఎల్లయ్య అన్నారు. కాజీపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 45 సంవత్సరాలుగా ఆర్.కృష్ణయ్య ఉద్యమాలే జీవితంగా గడిపాడని, ఏ రాజకీయ పార్టీ, ఏ నాయకుడు, ఏ ప్రజా సంఘాలు చేయని విధంగా 12,500లకు పైగా భారీ ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు, అసెంబ్లీ ముట్టడీలు, కలెక్టర్ కార్యాలయాల ముట్టడీలు వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని కొనియాడారు. ఇప్పటివరకు రెండు వేలకు పైగా జీవోలను సాధించడం జరిగిందని, నేడు బీసీలకు లభిస్తున్న స్కీములు ఆర్.కృష్ణయ్య పోరాట ఫలితమే అని అన్నారు. ఆర్. కృష్ణయ్య పోరాటాలు అన్నీ కూడా ప్రజల కొరకు, ప్రజల అభివృద్ధి కొరకు మాత్రమే జరిగాయి తప్పితే రాజకీయ పార్టీల లాగా స్వలాభం కొరకు కాదని గుర్తు చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కీము, ఆరువేల పాఠశాల హాస్టళ్లు, కాలేజీ హాస్టళ్ల మంజూరు, పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రైవేటు ఇంజనీరింగ్, పిజి,వృత్తి విద్య తదితర కాలేజీలలో బీసీలకు రిజర్వేషన్లపై పోరాటం, స్కాలర్ షిప్ ల స్కీము, ఈబీసీలకు సైతం స్కాలర్ షిప్ స్కీములు ప్రవేశ పెట్టడం వంటి ఎన్నో ఫలితాలు ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితమే అని అన్నారు. నేడు మన బీసీ పిల్లలు ఉన్నత చదువులు,ఉద్యోగాలు చేస్తున్నారంటే అది ఆర్.కృష్ణయ్య పోరాట ఫలితమే అని అలకుంట్ల ఎల్లయ్య అన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బీసీ సంక్షేమ సంఘం తరపున 129 బీసీ కులాలు ఏకమై అభ్యర్థిని పోటీలో నిలుపుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి అయిలుమల్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగాని యాదగిరి, జిల్లా అధ్యక్షులు మూడెడ్ల సతీష్, జిల్లా జాయింట్ కన్వీనర్ బొంత సారంగం, హన్మకొండ మండల అధ్యక్షులు వల్లెపు రమేష్, వల్లెపు రాజు, తీట్ల శ్రీనివాస్ తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద గౌడ కులస్తులకు గౌడ బందు ప్రకటించాలి



**కాజీపేట,నేటిధాత్రి:** కాజీపేట ప్యారడైజ్ పంక్షన్ హాల్ నందు గౌడ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జనగాం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 40–50 లక్షల గౌడ కులస్థులు ఉన్నారని వీరిలో చాలా మంది కడు పేదరికంలో ఉన్నారని రాష్ట్రంలో ఉన్న ఇలాంటి పేద గౌడ కులస్తులకు గౌడ బందు ప్రకటించాలి అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తన్న గౌడ్ మాట్లాడుతూ దేవతల కాలం నుండి కల్లు అమ్ముకునే వృత్తి గౌడ కులస్తులదే అని, రాను రాను గీత వృత్తి క్షీణించి పోతుందని, గీత వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న అనేక మంది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని, కావున అనేక సంవత్సరాల నుండి కల్లు వృత్తి నీ నమ్ముకున్న గౌడకులస్తులకు, గౌడ సొసైటీలకే రాష్ట్రంలో ఉన్న అన్ని వైన్ షాప్ లు, బార్ షాప్ లు అనుమతి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గోపగాని సారయ్య గౌడ్, ముంజ రామన్న గౌడ్, పులి మోహన్ గౌడ్, తాళ్ళపెల్లి రమేష్ గౌడ్, గౌని సాంబయ్య గౌడ్, అరెల్లి ధనుంజయ్ గౌడ్, పిల్లల కుమారస్వామి గౌడ్ పాల్గొన్నారు.

నేటిధాత్రి

నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

01-09-2021 బుధవారం

# నీరు కాలనిలోకి రాకుండా శాశ్వత ఏర్పాట్లు చేయండి

➤బి55 వ డివిజన్ లో పర్యటించిన మేయర్ ➤మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ ప్రతినిధి నేటిధాత్రి:** భిమారం చెరువు మత్తడి నీరు కాలనిలోకి చేరకుండా శాశ్వత ఏర్పాట్లు చేయాలని మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా పరిధి 55 వ డివిజన్ పరిధి భీమారం శ్యామల చెరువు మత్తడి పోయడం తో ఆ ప్రాంతం లో మేయర్ శ్రీమతి గుండు సుధారాణి క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతం లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన నిర్మాణాలు తొలగిస్తామని, విస్తరణకు అయ్యే నిధులను కేటాయిస్తామని మేయర్ తెలిపారు. చెరువు అలుగు నీటి ప్రవాహానికి ఉన్న డ్రైన్లను వెడల్పు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ ఇంజ నీరింగ్ అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమ ంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, సి.ఎం.హెచ్.ఓ. డా.రాజారెడ్డి, ఈ.ఈ.శ్రీనివాసరావు, ఏ.ఈ.అజ్మీరా శ్రీకాంత్, ఎస్.ఐ. బీమయ్య, టీ.పి.బి.ఓ.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం నీడలో పాలన



➤మంజూరు అయిన పనులు చేపట్టడంలో జాప్యం
➤ప్రభుత్వం కోట్లు కేటాయించిన పూర్తికాని పనులు
➤పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు
➤ప్రజలకు తప్పని తిప్పలు
➤శాయంపేటలో గుంతల మయంగా ప్రధాన రహదారులు
➤గండ్ర దంపతులు స్పందించాలని కోరుతున్న ప్రజలు

**శాయంపేట,నేటిధాత్రి:** అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తూ చేపట్టిన పనులు అధికారులు నిర్లక్ష్యం పాలకుల అలసత్వంతో నిర్ధారించిన గడువు దాటిన పట్టించుకునే నాథుడు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రం నుండి మైలారం వెళ్లేదారిలో చెరుకు బావి వద్ద గతంలో నిర్మించిన కల్వర్టు ధ్వంసమై ప్రజలు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని ప్రతిపాదనలు సిద్ధం చేయగా ఆర్అండ్బి ద్వారా నూతన కాలువటు నిర్మాణానికి 16 లక్షల రూపాయలతో చేపట్టడానికి టెండర్ ప్రక్రియ కూడా గతంలో పూర్తి చేసుకున్నారు. టెండర్ దక్కించుకున్న గుత్తేదారు పనులు చేపట్టడంలో జాప్యం వహిస్తూ నేటికీ పనులు ప్రారంభించాక పోవడం నిత్యం మండల కేంద్రానికి రాకపోకలు జరిపే ప్రజలు ప్రమాదాలకు గురి అవుతూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు నిత్యం పర్యటనలు చేపట్టిన రహదారుల దుస్థితి ప్రజా సమస్యలపై పట్టించుకున్న దాఖలాలు లేవని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కోట్లు కేటాయించిన పూర్తికాని పనులు



వర్షాకాలం వస్తే చలివాగు ప్రభావంతో కొప్పుల ఇతర గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి హయాంలో కొప్పుల గ్రామ శివారులో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించగా ప్రభుత్వం 7 కోట్ల రూపాయల నిధులు బ్రిడ్జి నిర్మాణాని మంజూరు చేసింది. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయించిన అధికారులు పాలకుల పట్టింపు లేక గడువు ముగిసిన పనులు నేటికి నత్తనడకన కొనసాగుతున్నాయి. దీంతో అత్యవసర సందర్భాల్లో ప్రజల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

## శాయంపేటలో గుంతల మయంగా ప్రధాన రహదారులు

భూపాలపల్లిజి నియోజకవర్గంలోని శాయంపేట మండలంని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడిపిస్తామని పాలకులు ఇచ్చిన హామీలు నీటిమూటలుగా నిలిచాయి. శాయంపేట మండల కేంద్రంలో కనీసం సరైన రహదారులు లేక గుంతల మయంగా మారి దయనీయమైన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధాన కూడలిలో ఇరువైపుల గజానికి ఒక గుంత ఉందంటే ప్రజలు ఏ స్థాయిలో అవస్థలు ఎదుర్కొంటున్నారు, పరిపాలన ఏ విధంగా ఉందని దానికి అద్దం పడుతుంది. ఒకప్పుడు నియోజకవర్గ కేంద్రంగా ఉన్న శాయంపేట ప్రస్తుతం మండల కేంద్రంగా కొనసా గుతుంది పాలకులు పట్టించు కోకపోవడం తో శాయంపేట మండలం నేటికి అభివృ ద్ధికి ఆమడదూరం లో ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు.

## గండ్ర దంపతులు స్పందించాలని కోరుతున్న ప్రజలు



శాయంపేట మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గండ్ర దంపతులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యల పరిష్కారానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, శాంపేట జడ్పిటిసి వరంగల్ జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి శాయంపేట మండలం పై ప్రత్యేక దృష్టి సారించి మండల కేంద్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని వేడుకుంటున్నారు. చిన్నపాటి వర్షం పడ్డ ప్రధాన కూడలిలో ప్రజలు నడవలేని పరిస్థితులు నెలకొన్నాయని మంజూరు అయిన రహదారి పనులు వేగవంతంగా చేపట్టడానికి చర్యలు చేపట్టాలని, పెండింగ్లో ఉన్న ఆత్మకూరు శాయంపేట రహదారిని పూర్తి చేసి గుంతల మాయమైన రహదారిని పునరుద్ధరిస్తూ, మండలంలో ధ్వంసమైన అంతర్గత రహదారుల మరమ్మతులు చేపట్టాలి అంటున్నారు. వర్షం పడితే నేటికీ గట్లకనీపర్తి సూరంపేట మధ్యలో రాకపోకలు నిలుస్తున్నాయి అని, పలు గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు ముప్పుకు గురవుతున్నారని వారికి శాశ్వత పరిష్కారం తెలుపుతామని హామీ ఇచ్చిన నేటికి అమలు కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాయంపేట మండలంలోని ప్రజలు గండ్ర దంపతులను కోరుతున్నారు.

# గౌడ బంధును వెంటనే ప్రకటించాలి



**కాజీపేట, నేటిధాత్రి:** పేద గౌడ కులస్తులకు వెంటనే గౌడ బందును ప్రకటించాలని గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జనగాం శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కాజీపేటలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం గౌడ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనగాం శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎక్కువ శాతం గౌడ కులస్థులు కడు పేదరికంలో ఉన్నారని, టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవను చూపి పేద గౌడ కులస్తులకు గౌడ బంధును ప్రకటించి ఆదుకోవాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తన్న గౌడ్ మాట్లాడుతూ దేవతల కాలం నుండి కల్లు అమ్ముకునే వృత్తి గౌడ కులస్తులదే అని, రాను రాను గీత వృత్తి క్షీణించి పోతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల నుండి గీత వృత్తినే నమ్ముకున్న గౌడకులస్తులకు, గౌడ సొసైటీలకే రాష్ట్రంలో ఉన్న అన్ని వైన్ షాప్ లు, బార్ షాప్ ల అనుమతి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గోపగాని సారయ్య గౌడ్, ముంజ రామన్న గౌడ్, పులి మోహన్ గౌడ్, తాళ్ళపెల్లి రమేష్ గౌడ్, గౌని సాంబయ్య గౌడ్, అరెల్ళి ధనుంజయ్ గౌడ్, పిల్లల కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష బోధనకు సిద్దమైన బాసిత్ నగర్ బడి



**కాజీపేట, నేటిధాత్రి:** హన్మకొండ 4వ డివిజన్ లోని రెడ్డికాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల-బాసిత్ నగర్ ప్రత్యక్ష భోదనకు సిద్ధమైంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్టాఫ్ సెక్రటరీ పెరుమాండ్ల సాంబమూర్తి పర్యవేక్షణలో శానిటైజేషన్, పరిశుభ్రత పనులను పూర్తి చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి ఆదేశాలతో బడి ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వకుండా మొరంతో నింపారు. కిచెన్ షెడ్ కు రంగులను వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అజార్ హుస్సేన్, శమంతకమణి, ఎస్ఎంసీ చైర్మన్లు గౌసియొద్దీన్, రాజు, ఉపాధ్యాయులు ఎం.మనోహర్, మధుసూదన్ , విద్యాసాగర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయిన మహిళ ఆత్మహత్య

**కాజీపేట, నేటిధాత్రి:** మతిస్థిమితం కోల్పోయిన ఓ మహిళ ఉరేసుకుని చనిపోయిన ఘటన మంగళవారం దర్గా కాజీపేట పట్టణంలో జరిగింది. మృతురాలి కుటుంబసభ్యులు కాజీపేట పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు తంపుల మాధవి(38) గత మూడు ఏండ్లుగా మతిస్థిమితం సరిగా ఉండడంలేదు. ఎన్ని ఆసుపత్రిలలో చూపించిన మతిస్థిమితం కుదుటపడలేదు. జీవితంపై విరక్తి చెందిన మాధవి మంగళవారం ఉదయం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి యశోద కాజీపేట పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిన జెండా గులాబీ జెండా

▸▸వరంగల్ తూర్పులో ప్రతీ వాడలో పండుగలా గులాబీజెండా ఎగరవేద్దాం
▸▸ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్..



**వరంగల్ ప్రతినిధి,నేటిధాత్రి:** దేశ రాజధాని ఢిల్లీలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మాణానికి గౌ.ముఖ్యమంత్రి కేసీఆర్ సెప్టెంబర్ 2న భూమి పూజ చేస్తున్న సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ని ప్రతీ డివిజన్ లో,ప్రతీ వాడ వాడన పండుగలా గులాబీ జెండాను ఎగురవేద్దాం.తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటి,నాడు ఉద్యమ నేత,నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వరాష్ట్ర సాదన కోసం ఎత్తిన జెండా గులాబీ జెండా.. తెలంగాణా సాదించిన జెండా గులాబీ జెండా, దేశ రాజదాని డిల్లీ లో టీఆర్ఎస్ కార్యాలయం నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సెప్టెంబర్ 2న భూమిపూజ చేస్తున్న సందర్భంగా ప్రతీ వాడన ఉదయం 9.00 గం.లకు గులాబీ జెండా ఎగురవేద్దాం..తెలంగాణా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన టీఆర్ఎస్ పార్టీ,గులాబీ జెండాలను పండుగలా ఎగరవేద్దాం.. జల దృశ్యంతో మొదలై యావత్ తెలంగాణ జాతిని ఏకం చేసి తెలంగాణాను సాదించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వంలో తెలంగాణ అద్బుతంగా అభివృద్ది చెందుతుంది..గుండె గుండెనా గులాబీ జెండాను నిలుపుకుని మన జెండాను ఎగురవేద్దాం.. కార్పోరేటర్లు,మార్కెట్ కమిటి చైర్మన్ కార్యవర్గం,కుడా డైరెక్టర్లు,కో ఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు,డీసీసిబి డైరెక్టర్లు,ఆలయ కమిటీల చెర్మన్ లు,సభ్యులు,ముఖ్య నాయకులు,అనుబంద విబాగాల నాయకులు, యువజన,మహిళా విబాగాల నాయకులు,కార్మిక విబాగం నాయకులు,ప్రజలు తమ తమ డివిజన్లలో,వాడలలో ఘనంగా టీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలి..

# టీఆర్ఎస్ పార్టీ జెండా పండుగను ఘనంగా జరపాలి

## ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఎస్ ఐడీసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు



**వరంగల్ ఉమ్మడి జిల్లా,నేటిధాత్రి:** టీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం సెప్టెంబర్ 2న పార్టీ జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ జిల్లా పార్టీ ఇన్చార్జి జనరల్ సెక్రటరీ, టీఎస్ ఐడీసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డులలో పార్టీ జెండాను విధిగా ఎగురవేసి పార్టీ కార్యక్రమాలను పండుగలా పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని పోరాడి సాధించిన పార్టీగా.. టీఆర్ఎస్ అంటే తెలంగాణ... తెలంగాణ అంటే టీఆర్ఎస్ అని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతోందన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షల మేరకు సమైక్య పాలనలో అన్నివిధాలా వివక్షతకు గురైన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటోందని బాలమల్లు స్పష్టం చేశారు. సెప్టెంబర్ 2న టీఆర్ఎస్ జెండా పండుగ సందర్భంగా ఏర్పాట్లపై, పార్టీ సంస్థాగత నిర్మాణంపైన మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో టీఎస్ ఐడీసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2న జరిగే టీఆర్ఎస్ జెండా పండుగను పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నదని, ఇట్టి కార్యక్రమాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా అంతటా పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పార్టీ నాయకులను, శ్రేణులను కోరారు. సెప్టెంబర్ 2న పార్టీ జెండా పండుగ సందర్భంగా డీల్లీలో పార్టీ కార్యాలయ భవనానికి పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు. అదే రోజున తెలంగాణ వ్యాప్తంగా అన్నీచోట్ల, అన్నీ గ్రామాలు, పట్టణాల్లో ఉదయం 9 గంటలకు ఒకే సమయంలో టీఆర్ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ లు, ఏంపీటీసీలు, రైతుబంధు సమితి నాయకులు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్ లు, అందరూ కలిసి జెండావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ జెండా పండగ కార్యక్రమానికి గ్రామ, పట్టణ, మున్సిపల్ వార్డుల పరిధిలో పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరూ హాజరయ్యేలా సమాచారం అందించి సమన్వయం చేసుకోవాలని స్థానిక పార్టీ నాయకత్వానికి సూచించారు. పార్టీ జెండా పండుగ విజయవంతానికి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకత్వం కృషి చేయాలని బాలమల్లు పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు, ఏంపీపీలు, జెడ్పీటీసీలు, మండల సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు.. మున్సిపల్ చైర్మన్, వైస్ ఛైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లతో.. అలాగే ఆయా మండల ముఖ్య కార్యకర్తలతో సమావేశమై జెండా పండుగ పై చర్చించి ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ జెండా పండుగలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. తాను సైతం వరంగల్ ఉమ్మడి జిల్లాలో నిర్వహించే జెండా పండుగలో పాల్గొంటానని తెలిపారు. పార్టీ జెండా పండుగను ఎవరు కూడా నిర్లక్ష్యం చేయొద్దని, నిర్లక్ష్యం వహించిన వారిపై పార్టీ చర్యలు తీసుకుంటుందని బాలమల్లు పేర్కొన్నారు. ఈదిశగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంఛార్జిలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, అన్ని స్థాయిల పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. జెండా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలను, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగు నీళ్లతో బాగా పాడి, పంటలతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారనే వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు వేయాలని పార్టీ నిర్ణయించిందని, పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు త్వరలోనే ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్చార్జిలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై కార్యాచరణను రూపొందించుకుంటామని టీఎస్ ఐడీసీ చైర్మన్ బాలమల్లు తెలిపారు.

# సబ్సిడీలతో సంబంధం లేకుండా రూ.10లక్షలు నేరుగా ఖాతాల్లోకి



**డెస్క్,నేటిధాత్రి:** 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో దళితబంధులాంటి గొప్ప పథకం లేదని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. దళితబంధు పథకం సర్వేలో భాగంగా హుజూరాబాద్ సిర్సపల్లి గ్రామం, జమ్మికుంట పట్టణంలోని 24వ వార్డులో జరిగిన అవగాహన కార్యక్రమంలో సంక్షేమశాఖ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమానికి గత ప్రభుత్వాలు తెచ్చిన పథకాలు వారి జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదన్నారు. కేవలం 20, 30, 40 శాతం సబ్సిడీతో పథకాలుండేవని, బ్యాంకర్లతో సమస్యలు ఎదురయ్యేవన్నారు. ఇప్పుడు అలా కాకుండా బ్యాంకులు, సబ్సిడీలతో సంబంధం లేకుండా రూ.10లక్షలు నేరుగా వారి ఖాతాల్లో జమవుతాయన్నారు. నిరుపేదలైన ఎస్సీల జీవన ప్రమాణాలను పెంచేందుకు స్వయం పోషకులను చేసేందుకు సీఎం కేసీఆర్ మహత్తర పథకాన్ని తీసుకొచ్చారన్నారు. పథకం దళితులందరికీ వర్తిస్తుందని, ఈ డబ్బుతో దుకాణాలు, వ్యాపారాలు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా భాగ్య అనే మహిళ తాను ఎస్సీనని.. భర్త బీసీ అని.. పథకం తనకు వర్తిస్తుందా? అని మంత్రిని అడగ్గా.. ఏ కులంలో పుడితే అదే కులమే వర్తిస్తుందని.. రూ.10లక్షలు వస్తాయంటూ భరోసా ఇచ్చారు. ఎల్లవ్వ అనే మహిళ ట్రాలీ కొని నడుపుకుంటానని.. దీప్తి అనే యువతి టైలర్ షాప్ పెట్టుకుంటానని మంత్రికి తెలిపారు. పెళ్లి చేసుకున్న కొడుకులను వేరే కుటుంబంగా భావించి.. పథకాన్ని అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పథకంతో వ్యాపారులు, పనులు చేసుకొని ఉన్నతంగా, ఆత్మగౌరవంతో జీవించాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, టీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు రాజ్ కుమార్, కౌన్సిలర్లు మల్లయ్య, రవీందర్, టీఆర్ఎస్ నాయకులు కోటి తదితరులు ఉన్నారు.

# తల వంచేది లేదు..!
# తిరిగి చూసేదిలేదు..!

## నిఖార్సైన వార్తల ప్రయాణంలో ప్రజల పక్షాన ఇక మునుముందుకే...

www.netidhatri.com
నిఖార్సయిన వార్తల నిజరూపం
నేటిధాత్రి®
Webportal
You Tube

త్వరలో..
ఇక మన నేటిధాత్రి 24X7
యూట్యూబ్‌లో లైవ్ వీక్షించవచ్చు

## రెండు తెలుగు రాష్ట్రాల్లో...

అన్ని జిల్లా కేంద్రాల నుండి మరియు మండలాల వారిగా నేటిధాత్రి లో పని చేయుటకు అనుభవం కలిగిన రిపోర్టర్‌లు కావలెను.
మీ పూర్తి వివరాలతో ధరఖాస్తు ఈ క్రింది మెయిల్ ఐడికి పంపిచగలరు.



KATTA RAGHAVENDAR RAO
Chairman & Managing Director

## NETIDHATRI
TELUGU DAILY NEWS PAPER

## SHAKTI TELIVISION BROADCASTING INDIA PVT. LTD.,

Head Office :- Plot No. B-105, Varad Vinayak CHS, Sector - 50, Seawoods, Nerul West, Navi Mumbai, Tal-Nerul (Thane-Zone) - 400706.

Branch Office :- Somajiguda, Khairathabad Circle, Hyderabad
Cell : 8297779999, 9908658888

# hrnetidhatri@gmail.com

# దేశానికి క్రిడల వల్లే కీర్తి ప్రతిష్టలు



➤ జిల్లా స్థాయి కుస్తీ పోటీలు ప్రారంభం

**దుగ్గొండి, నేటిధాత్రి:** దేశానికి క్రిడల వల్లే కీర్తి ప్రతిష్టలు పరుగుతాయని వరంగల్ జిల్లా స్పోర్ట్స్, యూత్ అధికారిని ఎస్ ఇందిరా అన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని దేశా యిపల్లి గ్రామంలో ఉమ్మడి వరం గల్ జిల్లా రెజ్లింగ్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కుస్తీ పోటీలను వరంగల్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్,యూత్ అధికారిని ఇందిరా, హనుమకొండ జిల్లా స్పోర్ట్స్, యూత్ అధికారి జి.అశోక్ నాయ క్, దుగ్గొండి ఎస్సై మహేం దర్ లు ప్రారంభించారు, ప్రార ంభ సమావేశానికి ఉమ్మడి వరం గల్ జిల్లా ఉప అధ్యక్షులు శానబో యిన రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా జిల్లా అధికారిని ఇందిరా మాట్లాడుతూ దేశానికి క్రిడల వల్లే కీర్తి ప్రతిష్టలు పరుగుతాయని, అది రేజ్లింగ్ క్రీడా వల్ల మనదేశానికి ప్రపంచంలో మంచి గుర్తింపు దక్కిందని ఓలంపిక్ క్రీడాలను ఉద్దేశించి అన్నారు. హనుమకొండ స్పోర్ట్స్ అధికారి జి.అశోక్ నాయక్ మాట్లాడుతూ దుగ్గొండిలో చదువుకొని రేజ్లింగ్ నేర్చుకొని నేడు అంతర్జాతీయ కోచ్ గా ఎదిగి నేడు హనుమకొండ జిల్లా స్పోర్ట్స్ అధికారిగా రావడం చాలా ఆనందంగా ఉందన్నారు, రేజ్లింగ్ అడే ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో ఉండి ప్రతి రోజు శిక్షణ పొందాలని సూచించారు. జిల్లా రేజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశానికి ప్రపంచ క్రీడాల్లో గుర్తింపు తెచ్చిన క్రీడా కుస్తీ మాత్రమే అని దానికి నిదర్శనం గత పన్నెండు సంవత్సరాల నుండి ఓలంపిక్ క్రీడల్లో దేశానికి వచ్చిన పతకాలే అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ కరీం, దేశాయిపల్లి సర్పంచ్ పాశం పోషాలు, దుగ్గొండి ఎంపిటిసి మోర్తల రాజు, మోహనరావు, కోశాధికారి రాజు, కోచ్ దేవేందర్ పిఈటీ రవీందర్, రాజలి ంగం,సీనియర్ క్రీడాకారుడు జి.శ్రీనివాస్, మందపల్లి సొసైటీ వైస్ చైర్మన్ కార్తీక్, అంబేర్ రమేష్, బొంతల సాయి, శివ. ప్రమోద్ లతో క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుక



➤ ఘనంగా నిర్వహించిన యాదవులు,పాల్గొన్న పద్మశాలీలు,సర్పంచ్

**పాలకుర్తి (జనగామ) నేటిధాత్రి:** పట్టణ కేంద్రంలో ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి మరుసటి రోజున కృష్ణుడు పుట్టిన సందర్భంగా యాదవులు గుడివాడ చౌరస్తా నందుగల కోనేరు ప్రక్కనగల పంచగుళ్ల ముందు ఘనంగా నిర్వహించడం ఆనవాయితి.గత సంవత్సరంల మాదిరిగానే మంగళవారం సాయంత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్తానమునుండి పద్మశాలీ కులస్తులు స్వామివా రితో శావతీ సుకొనిరాగా పాలకుర్తి పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న పాల్గొనగా ఘనంగా నిర్వహించారు.ఒక పెద్ద పొడవైన ఇనపస్తంబానికి గ్రీస్ పూసి పెద్ద గొల్లతో సహా యాదవులు అంతా పాల్గొనగా స్తంభాన్ని పాకి పైన పెట్టినటువంటి దేవస్థానం వారు ఇచ్చిన 1116 రూపాయల కానుకను కత్తుల సోమన్న తీశారు.తదుపరి ఉట్టిని కట్టిన తోరణాన్ని తీసుకొని ఊరంతా తిరుగుతూ ఉట్టీలను కొడుతూ చిన్నా పెద్దా ఊరి ప్రజ లు అధిక సంఖ్యలో పాల్గొనగా సంబరంగా వేడుక జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈఓ బి లక్ష్మీప్రసన్న ,సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య,ఆలయ అర్చకులు దేవగిరి రమేష్ శర్మ(డీవీఆర్ శర్మ),పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాం తరావు,పద్మశాలీలు చిలుకమారి ఉప్పలయ్య,చిలుకమారి సమ్మయ్య,పెద్దూరి సోమశేఖర్,చిదురాల ఎల్లయ్య,కాటబట్టిని రమేష్,పెనుగొండ రమేష్,చిలుకమారి సోమేశ్వర్,యాదవ కులస్తులు కత్తుల యాకయ్య,కత్తుల రాంచందర్,సలేంద్ర శ్రీనివాస్, సలేంద్ర ఎల్లయ్య,కత్తుల ఎల్లయ్య,కత్తుల రాజేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పరామర్శించిన ప్రజాప్రతినిధులు,దళిత సంఘాల నాయకులు



**నేటిదాత్రి కాటారం:** అనారోగ్యా నికి గురై కొడుకు బన్ని చనిపో యిన దుఃఖంలో ఉన్న కేడీసీసీ బ్యాంకు మేనేజర్ దుంపల వెంకటరాజంను మంగళవారం పలువురు ప్రజాప్రతినిధులు,దళిత సంఘాల నాయకులు పరామర్శిం చారు. మహాదేవ పూర్ లో వెంకట రాజం ఇంటికి వెళ్లి అతన్ని పరా మర్శించి ఓదార్చా రు.బన్ని మృతి చెందిన వివరాల ను అడిగి తెలు సుకుని తీవ్ర సంతాపం, సానుభూ తి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధాస్వామి, మహాముత్తారం మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి యాదవ్, మహాముత్తారం ఎంపీటీసీ శ్రీపతి సురేష్ గౌడ్,మాల మహానాడు రాష్ట్ర యూత్ వైస్ పీక కిరణ్, మాలమహానాడు నాయకులు నారమల్ల సారయ్య, బుర్రి శివరాజు, నారమల్ల లక్ష్మీరాజం,పక్కల రాజబాబు, గోల్కొండ వెంకటస్వామి,ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యల సత్యం, మోతే సాంబం, ధర్మయ్య, సురేష్, అలేఖ్య ఏజెన్సీస్ యజమాని అరిగెల జనార్దన్ గౌడ్,ఎస్.తిరుపతి వెంకటరాజంను కలిసిన వారిలో ఉన్నారు.

# పేద ప్రజలను ఆర్థికంగా బలపరచటమే మా లక్ష్యం



మహబూబాద్ జిల్లాలో కాకతీయ మాక్స్ లిమిటెడ్ సమావేశం ప్రియాంక ,తిప్పర్తి శ్రీధర్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చాలా వెనుకబడిన ప్రాంతం మహబూ బాద్ జిల్లా .ఈ జిల్లాలో పేద ప్రజలు ఎక్కువగా ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితులను బాగు పరచడమే లక్ష్యంగా మహబూబాబా ద్ జిల్లాలో కాకతీయ మాక్స్ లిమిటెడ్ ఏర్పాటు చెబుతున్నామని తెలియజేసినారు.కాకతీయ మ్యాక్స్ లిమిటెడ్ సంస్థ లో 100 రూపా యలతో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క సభ్యునికి మరియు సభ్యురాలుకి రామకృష్ణ హాస్పిటల్ మరియు శ్రీ హెూప్ హాస్పిటల్ లో ఉచితంగా ఓపి చూడబడును మరియు ల్యాబ్ అడ్మిషన్లలో 30% రాయితీ ఇవ్వబడును. సాయిరాజ్ న్యూరో హాస్పిటల్లో డిస్కౌంట్ పై చూడబడును. సభ్యుల యొక్క పోషణ, వారి పిల్లల విద్య కు సహకారం అందించబడును. ప్రతి ఒక్క సభ్యునికి వారి అర్హతను బట్టి లోన్స్ ఇచ్చి వారి జీవితాలను బాగు చేసే విధంగా బిజినెస్ మరియు పరిశ్రమలు పెట్టుటకు తోడ్పాటు చేస్తాము. సంఘ సభ్యులకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని రామకృష్ణ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు విజయ్ , దీపిక, ప్రియాంక, శ్రీధర్, రవి, బిక్షపతి, నవీన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిగ్రామంలో టిఆర్ఎస్ జెండా ఎగుర వేయాలి



**ఖానాపురం,నేటిధాత్రి:** సెప్టెంబర్ 2వ తేదీన నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలి. వరంగల్ ఉమ్మడి జిల్లా ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్. వారు మాట్లాడుతూ, మన రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ,అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అలాగే నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక కార్యక్రమాన్ని ఇచ్చారు. ఢిల్లీలో మన టిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం శంకుస్థాపన సందర్భంగా సెప్టెంబర్ 2వ తేదీన టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పార్టీ యొక్క నిర్ణయం. దానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని తప్పకుండా అందరం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము,మొత్తం 179 గ్రామాలు మన నియోజకవర్గంలో ఉండగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టాలి.సర్పంచ్ ఎంపిటిసి, లేదంటే గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఎవ్వరు ఉంటే వారిద్వారా జెండాఆవిష్కరణ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలి.సీనియర్ నాయకులు లేదా క్లస్టర్ ఇంచార్జ్ అందరూ కూడా పనిని షేర్ చేసుకుని జెండా పండుగ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి.సెప్టెంబర్ 2వ తారీకు ఉదయం 9 గంటలకు ప్రతి గ్రామంలో ప్రతి పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరగాలి. తరువాత అన్నీ గ్రామంలోని నాయకులు ప్రజలు మండల కేంద్రానికి వచ్చి ఒక పండగ వాతావరణంలో టపాకాయలు కాల్చి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయండి. మూడో తారీకు నుంచి 12వ తారీకు వరకు గ్రామ కమిటీల నియామక జరగాలి.8 రోజుల లోపు మండలం మొత్తం మరియు పట్టణంలో కమిటీల నియామకం చేయాలి. అని ఉమ్మడి వరంగల్ జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, వైస్ ఎంపీపీ ఉమా ఉపేందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ వేణు కృష్ణ, సర్పంచ్ల కోరం అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# తెరాస నియంతపాలనను ఎండగడతాం



**కూకట్పల్లి నేటి ధాత్రి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర మూడోరోజు కార్య క్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా పరిధిలోని ఆరే మైసమ్మ ఆలయం బండ్ల గూడ వద్ద పాదయాత్రలో పాల్గొన్న నారాయ ణపేట్ జిల్లా కూకట్పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాదవరం కాంతా రావు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం అను సరిస్తు న్న నియంతృత్వ కుటుంబ అవినీతి పాలన విముక్తి కోసం మన ప్రియతమ నాయకుడు బండి సంజయ్ కుమార్ ప్రజాసంగ్రామ యాత్రకు తెలంగాణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని..నీళ్ళు నిధులు నియామాకాలు అంటూ మాయమాటలతో కేసీఆర్ ప్రజలని మోసం చేసారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు గాలికొదిలేశారని,ఇంటింటి గడప గడపకు టీఆరెస్ పార్టీ వైఫల్యాలను తెలియజేస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని ఈ సందర్భంగా కాంతారావు పేర్కొన్నా రు.కార్యక్రమంలో బిజెపి నేతలు కార్యకర్తలు, భాజాపా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య



**నేటిదాత్రి కాటారం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గారేపల్లికి చెందిన పిట్ట ప్రతిభ (19) ఆనే యువతి మంగళవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే గారేపల్లికి చెందిన పిట్ట మహేష్, పిట్ట వసంత దంపతుల కూతురు పిట్ట ప్రతిభ (19) కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడిం దని తెలిసింది.గత రెండు నెలల క్రితం ఈ దంపతుల కుమారుడు భరత్ యాక్సిడెంట్ లో చనిపోయా డు.కొడుకు చనిపోయిన విషాదం మరిచిపోకముందే కళ్లముందే కన్న కూతురు ఆత్మహత్యకు పాల్పడడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ఎదిగిన కొడుకు, కూతురు ఇద్దరు మృతి చెందడంతో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. ప్రతిభ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మహదేవపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

# కూకట్పల్లి ఏసీపీకి పోలీస్ మెడల్



**కూకట్పల్లి, నేటి ధాత్రి:** ఘనంగా సన్మానించిన తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, కూకట్పల్లి ఏసీపీగా ఇటీవల భాద్యతలు చేపట్టిన ఆకుల చంద్రశేఖర్ కు ప్రతిష్మాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ అందిన సందర్భంగా మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర నాయ కులు తెల్ల హరికృష్ణ, జిల్లా కన్వీనర్ దాదే వెంకట్, కో-కన్వీనర్ ఇప్ప రాకేష్ పటేల్, బాలరాజుపటేల్, రమేష్ పటేల్ తతరులు పాల్గొని ఏసీపీని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజారక్షణ విధినిర్వహణలో భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొంది అత్యుత్తమ స్థాయిలో సేవల ద్వారా పథకాలు సాధించాలని వారు కోరారు.

# యూత్ అసోసియేషన్ సభ్యుడి జన్మదిన వేడుకలు



**కూకట్పల్లి నేటిధాత్రి:** నిత్యం జనం మధ్యలో ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,అందరికీ అందుబాటులో నేనున్నానంటూ అందరి శ్రేయస్సు కోరుకునే మా మిత్రుడికి పావులూరి సుబ్బారావుకి జన్మదిన శుభాకాంక్షలు తెల్పి కేక్ కట్ చేయించారు ఇలాంటి జన్మదిన కార్యక్రమాలు ఎప్పటికి జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీర్వాదములు ఎల్లప్పుడూ మీకు ఉండాలని నిజాంపేట్ శివరాం మిత్ర మండలి కోరినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శివరాం మిత్ర మండలి సభ్యులు గుంటుపల్లి వంశీకృష్ణ, కోటపాటి రమేష, పావులూరి శ్రీధర్, అక్కినేని సుధాకర్, చదలవాడ రవి కిరణ్, పిన్నింటి అరుణబాబు, అలాగే ఫోన్లో శుభాకాంక్షలు తెలిపిన నమస్తే కుకట్పల్లి ఎడిటర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చెన్నూర్(మంచిర్యాల),నేటి ధాత్రి:** చెన్నూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ పి.నాగ చందర్ రావ్ తెలిపారు.వచ్చేనెల 10 లోపు ఎలాంటి అపరాధ రుసుములేకుండా ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు.ఎంపీసీ, బై పి.సి, సిఈసి హెచ్ఈసి విభాగాల్లో ప్రవేశాలకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై నిరంతర పోరాటం

➤ టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

**తొర్రూరు నేటిధాత్రి:** టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై పోరాటం చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బెల్లయ్య నాయక్ తో కలిసి పిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ..హుజూరాబాద్ ఉపఎన్నికలో రాజకీయ లబ్ధి పొందేందుకే రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. దళితులతో విందు భోజనాలు పెద్ద డ్రామా అని, దళితులను భ్రమల్లోకి నెట్టి ఓట్లు వేయించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు దళితులకు భూములు, ఆత్మగౌరవ భవనాలు ఇవ్వకుండా చిన్నచూపు చూసిన రాష్ట్ర సర్కార్.. ఇప్పుడు ప్రేమ ఒలకబోస్తూ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. సీఎం కేసీఆర్‌ది వంచించే చరిత్ర అని, జీహెచ్ఎంసీలో రూ. 10 వేలు ఇవ్వలేని ముఖ్యమంత్రి రూ.10 లక్షలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విందు భోజనాలతో హామీలను విస్మరిస్తామంటే మాయలో పడేందుకు దళితులు సిద్ధంగా లేరన్నారు. బైపోల్ నోటిషికేషన్ కంటే ముందే స్కీం అమలు చేయకపోతే 10 లక్షల మందితో హుజూరాబాద్‌లో సింహగర్జన నిర్వహిస్తామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్లో 15 శాతం కూడా ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. కుట్ర చేసి ఎస్సీలను చీల్చాలని సీఎం కేసీఆర్? ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు చేసి, ఆగం చేయాలని చూస్తే కేసీఆర్‌కు గోరీ కడతామని హెచ్చరించారు. దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేయాల్సిందేనన్నారు. దళిత బంధు హామీ నెరవేర్చకపోతే కేసీఆర్‌ను గద్దె దింపుతామని అన్నారు. ఎస్సీ, ఎస్టీల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారని మండిపడ్డారు. అధికారులు టిఆర్ఎస్ కార్యకర్తల పనిచేస్తుండటం సిగ్గుచేటన్నారు. పార్టీలకతీతంగా ఉద్యోగులు పనిచేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని రానున్న రోజులు కాంగ్రెస్ వే అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు. కరోనాతో ప్రజలు భయపడుతుంటే తెలంగాణ సీఎం కేసీఆర్ మాత్రంవద్ద అప్పులపై దృష్టి పెట్టారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల సుడిగుండంలో ముంచారని విమర్శించారు.



➤ ఏఐసీసీ ఆదివాసి సెల్ ఉపాధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ...

2023 కల్లా రూ.6లక్షల కోట్లు అప్పు చేసేందుకు తెలంగాణ సర్కారు శ్రీకారం చుట్టిందని ఆరోపించారు. తెలంగాణలో ప్రతి వ్యక్తి తలపై రూ.1.50లక్షల అప్పు ఉంటుందని, తెలంగాణ సమాజాన్ని తాకట్టు పెట్టే హక్కు కేసీఆర్‌కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. తెలంగాణంలో ఒక్కో వ్యక్తి హాౌతలసరి ఆదాయం రూ.2లక్షలు. జాతీయ ఆదాయం కంటే తెలంగాణ తలసరి ఆదాయం మెరుగ్గా ఉందని, తెస్తున్న అప్పుల వల్ల తెలంగాణలో అభివృద్ధి కనిపించడంలేదని, నిధులన్నీ ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నించారు. తెలంగాణ అప్పుల ఊబిలో మునిగిపోతోందని, యువత మేల్కొనాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1.91 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు బిశ్వాల్ కమిటీ చెప్పిందని అన్నారు. సుమారు 2 లక్షల పోస్టులుంటే 50 వేలే భర్తీ చేస్తారా?అని ప్రశ్నించారు. కార్పొరేషన్లలోని ఖాళీల భర్తీపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనా వేళ స్టాఫ్ నర్సులను దేవుళ్లని పొగిడారని, ప్రస్తుతం నర్సులు ప్రగతిభవన్ ముందు కన్నీళు పెట్టుకుంటున్నారన్నారు. ఉన్నఫళంగా 1,640 కుటుంబాలను కేసీఆర్ రోడ్డున పడేశారన్నారు. 2018లో ఎంపికైన ఏఎన్ఎంలకు ఇప్పటికీ పోస్టులు లేవని, స్టాఫ్ నర్సులను విధుల్లో కొనసాగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ లో విలీనం చేస్తామని చెప్పి, కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,బిసి సెల్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సుంచు సంతోష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, యూత్ మండల అధ్యక్షుడు తండా రవి యాదవ్, రాహుల్ సేన మండల అధ్యక్షుడు రాయిపల్లి రాజు, మండల నాయకులు నరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, దీకొండ మధు గౌడ్, వడ్లకొండ రాజ్ కుమార్,తండాల శ్రీకాంత్, యాకన్న ఎమ్మార్పీఎస్ నాయకులు మంద యాకమల్లు తదితరులు పాల్గొన్నారు.



www.netidhatri.com
నేటిధాత్రి ®
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

# తల్లాడ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం



**తల్లాడ,నేటిధాత్రి:** ఖమ్మం జిల్లా తల్లాడ గ్రామ పంచాయతీలో ఆధ్వర్యంలో స్థానిక జెడ్ పి ఎస్ ఎస్ హైస్కూల్ నందు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యం లో గొల్లగూడెం గ్రామపం చాయతీలో కోవిషీల్డ్ దోసుల్ వేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ప్రజలకు సూచించారు ప్రతి ఒక్కరూ మాస్కూల్ ధరిస్తూ భౌతిక దూరం పాటిస్తూ. వ్యాక్సినేషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నార పోగు వెంకట్ ఇతర గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పి హెచ్ సి తల్లాడ మొదటి డ్రెస్ 201 రెండో రోజు 15 టోటల్ 216 సి హెచ్ ఓ భాస్కర్ గారు తల్లాడ మండలం గ్రామాల్లో కోవెల్ సీలు వి ఆర్ తండా ఆదిలక్ష్మి గొల్లగూడెం శ్రావణి తల్లాడ శారద మరియమ్మ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి టెలీ కాన్ఫరెన్స్‌లో

# పాల్గొన్న మండల టిఆర్ఎస్ నేతలు



**కొడకండ్ల,(జనగామ) నేటిధాత్రి:** పాలకుర్తి నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో కొడకండ్ల మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి, ఉద్యమాలే ఊపిరిగా సాగిందని 2014లో తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చి రెండుసార్లు అధికారంలోకి తీసుకు వచ్చిన మహానుభావుడు రాష్ట్ర సీఎం కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గంలో 80వేల సభ్యత్వాలు పూర్తి చేసినప్పటికీ, గులాబీ పార్టీని మరింత పటిష్టంగా చేయుటకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కమిటీలను పూర్తి చేయాలని మంత్రి కోరారు. సెప్టెంబర్ 2న ప్రతి గ్రామంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించాలని మంత్రి కోరారు. ఈనెల 12వ తేదీ వరకు గ్రామ వార్డు మరియు అనుబంధ కమిటీల ఎన్నికలు పూర్తిచేసి13 నుండి 20వ తేదీ వరకు మండల, మున్సిపాలిటీ పరిధిలోని వార్డు కమిటీలను ఎన్నుకోవాలని , ప్రతి గ్రామ స్థాయి కమిటీలో 15 మంది సభ్యులతో కూడిన కమిటీలో అన్ని సామాజిక వర్గాలకు అవకాశం కల్పించాలని , ప్రతి కమిటీ లో లో ఎస్సీ ,ఎస్టీ ,బిసి ,మైనార్టీ వర్గాలకు పార్టీ నిబంధనల ప్రకారం 50 శాతం ఉండేలా చూడాలని మంత్రి కోరారు. గ్రామ స్థాయి తో పాటు వాటి అనుబంధ కమిటీలు అయిన రైతు, యువజన, మహిళా, సోషల్ మీడియా కమిటీ లు కూడా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. కరోనా సమయం వల్ల కొద్ది నెలలుగా కార్యకర్తలను కలవకపోవడం బాధగా ఉన్నా త్వరలో గ్రామాలలో పర్యటించి గ్రామ సమస్యలు తెలుసుకుని, పరిష్కరించేలా ప్రణాళిక చేసుకుందామని అన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలకు కూడా ఎల్లవేళలా అండగా ఉంటానని మంత్రి టెలికాన్ఫరెన్స్ లో పార్టీ శ్రేణులకు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో లో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి తో పాటు, పార్టీ సీనియర్ నాయకుడు కుందూరు అమరేందర్ రెడ్డి, పేరం రాము, అందే యాకయ్య ,ఎండి నజీర్, పసునూరి మధుసూదన్, మసురం వెంకటనారాయణ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోచి బజార్‌లలో పారిశుధ్య

# పనులు పర్యవేక్షించిన కమిషనర్



**జగిత్యాల,నేటిధాత్రి:** స్థానిక ఆర్.డి.ఓ ఆఫీస్ ముందు నుండి పెన్షనర్ల భవన్ వరకు నీరు నిలిచి ఉండటం గమనించి వెంటనే నిలువ నీటిని తొలగించి, బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా లెవలింగ్ చేయించినారు. మొక్కలకు ససరింగ్ చేయించారు. అలాగే షాపుల ముందు విచ్చలవిడిగా చెత్తను గమనించి పలువురు షాపు యజమానులకు జరిమానా విధించారు. వ్యాపారులు తప్పనిసరిగా మూడు బిన్స్ ఏర్పాటు చేసుకొని చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనమునకు మాత్రమే అందివ్వాలని అవగాహన కల్పించారు. స్థానిక 20 వ వార్డు యందు ఓపెన్ ప్లాట్ లో అపరిశుభ్రముగా ఉండటం గమనించి శుభ్రం చేసుకొనుటకు వెంటనే సైన్ బోర్డ్ ఏర్పాటు చేయగా ప్లాట్ యజమాని వెంటనే శుభ్రం చేయించడం జరిగినది. కాళీ ప్లాట్స్ యజమానులు అందరూ వారి వారి స్థలములను పరిశుభ్రముగా చేసుకొనుటకు తెలిపారు. ఈ సందర్భముగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం పడుతున్న వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తముగా ఉండాలని ఏమైనా సమస్యలు ఉన్న యెడల అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. దోమాల నివారణకు నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని ప్రతి అధివారం 10 గంటలకు 10 నిమిషాలు మనకోసం మనం పాటించి డ్రై డే నిర్వహించాలని తెలిపారు. వీరి వెంట మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు మహేశ్వర్ రెడ్డి, అశోక్, రాము మరియు జవాన్లు పారిశుధ్య సిబ్బంది ఉన్నారు

# లేబర్ పనులకు వెళ్లే కూలీలకు అవగాహన



**హన్మకొండ,నేటిధాత్రి:** "పబ్లిక్ గార్డెన్ ప్రక్కన లేబర్ అడ్డా"లో బాల కార్మికుల గురించి, బాలల రక్షణ గురించి చైల్డ్ లైన్ -1098 ఆధ్వర్యంలో లేబర్ పనులకు వెళ్లే కూలీలకు అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ జిల్లా టీమ్ మెంబెర్ " బి. గ్యాణేశ్వరి" కూలీలను ఉద్దేశించి మాట్లాడుచు లేబర్ అడ్డా నుండి పనులకు వెళ్లే మీరు మీ పిల్లలను మీతో పాటుగా పనులకు తీసుకొని వెళ్ళవద్దని దీని వలన మీ పిల్లలతో పనులు చేయించుకున్న యజమానులకు "బాల కార్మిక నిషేధ చట్టం -1986" ప్రకారం శిక్షలు, జరిమానాలు ఉంటాయని తెలిపారు. 18 సంవత్సరాలలోపు బాలబాలికలతో పనులు చేయించడం, పనులలో పెట్టుకోవడం చట్ట ప్రకారం నేరం అని అన్నారు. 18 సంవత్సరాలలోపు బాల బాలికల రక్షణ, సంరక్షణ కొరకు వారికి ఎలాంటి ఆపదలు, సమస్యలు ఎదురైనా చైల్డ్ హెల్ప్ లైన్ -1098 కి కాల్ చేసి సహాయం తీసుకోవచ్చునని తెలియజేశారు. అనంతరం కూలీలకు చైల్డ్ లైన్ -1098 బాలబాలికలకు అందించే సేవలకు సంబందించిన "కరపత్రాలు" పంపిణీ చేశారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**నార్కట్ పల్లి ,నేటిధాత్రి:** పట్టణ కేంద్రంలోని శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కట్టంగూరు,నార్కట్ పల్లి మండల తెరాస ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య,టీఆరెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెలపల్లి రవీందర్ రావు..టీఆరెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల గురించి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన విధివిధానాలను చర్చించుటకు నిర్వహించిన. ఈ సమావేశానికి 2 వేలమంది టీఆరెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు,ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు,టీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2వ తేదీనా అన్ని గ్రామాల్లో జెండా పండుగను జరుపుకోవాలని వారు తెలిపారు, టీఆరెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు, పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే వారికే కమిటీలలో ప్రాధాన్యత ఇస్తామని వారు స్పష్టంచేశారు..

## అధికారుల నిర్లక్ష్యంతో

# ప్రారంభోత్సవానికి నోచుకోని భవనం

- గోపాలమిత్ర భవన నిర్మాణం పూర్తిచేసి ఏడు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు
- వల్లం దాస్ కుమారస్వామి డిమాండ్ చేశారు



**కొడకండ్ల,(జనగామ) నేటిధాత్రి:** పాలకుర్తి నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో కొడకండ్ల మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి, ఉద్యమాలే ఊపిరిగా సాగిందని 2014లో తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చి రెండుసార్లు అధికారంలోకి తీసుకు వచ్చిన మహానుభావుడు రాష్ట్ర సీఎం కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గంలో 80వేల సభ్యత్వాలు పూర్తి చేసినప్పటికీ, గులాబీ పార్టీని మరింత పటిష్టంగా చేయుటకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కమిటీలను పూర్తి చేయాలని మంత్రి కోరారు. సెప్టెంబర్ 2న ప్రతి గ్రామంలో జెండా పండుగ ఘనంగా నిర్వహించాలని మంత్రి కోరారు. ఈనెల 12వ తేదీ వరకు గ్రామ వార్డు మరియు అనుబంధ కమిటీల ఎన్నికలు పూర్తిచేసి13 నుండి 20వ తేదీ వరకు మండల, మున్సిపాలిటీ పరిధిలోని వార్డు కమిటీలను ఎన్నుకోవాలని , ప్రతి గ్రామ స్థాయి కమిటీలో 15 మంది సభ్యులతో కూడిన కమిటీలో అన్ని సామాజిక వర్గాలకు అవకాశం కల్పించాలని , ప్రతి కమిటీ లో లో ఎస్సీ ,ఎస్టీ ,బిసి ,మైనార్టీ వర్గాలకు పార్టీ నిబంధనల ప్రకారం 50 శాతం ఉండేలా చూడాలని మంత్రి కోరారు. గ్రామ స్థాయి తో పాటు వాటి అనుబంధ కమిటీలు అయిన రైతు, యువజన, మహిళా, సోషల్ మీడియా కమిటీ లు కూడా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. కరోనా సమయం వల్ల కొద్ది నెలలుగా కార్యకర్తలను కలవకపోవడం బాధగా ఉన్నా త్వరలో గ్రామాలలో పర్యటించి గ్రామ సమస్యలు తెలుసుకుని, పరిష్కరించేలా ప్రణాళిక చేసుకుందామని అన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలకు కూడా ఎల్లవేళలా అండగా ఉంటానని మంత్రి టెలికాన్ఫరెన్స్ లో పార్టీ శ్రేణులకు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో లో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి తో పాటు, పార్టీ సీనియర్ నాయకుడు కుందూరు అమరేందర్ రెడ్డి, పేరం రాము, అందే యాకయ్య ,ఎండి నజీర్, పసునూరి మధుసూదన్, మసురం వెంకటనారాయణ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పిన ఘోర ప్రమాదం



**జగిత్యాల ,నేటిధాత్రి:** ధర్మపురి లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభను ముగించుకొని వెళ్తున్నా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాహనాన్ని 120 స్పీడ్ తో వస్తున్నా లక్షెటి పెట్ కు సంబంధినచిన షిఫ్ట్ డిజాయిర్ వాహనం ఢీకొట్టడం తో లక్ష్మణ్ కుమార్ గారి వాహనం గోరంగా దెబ్బతిని ప్రాణాలతో బయటపడటం జరిగింది.. ఈ వాహనం లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి కూడా ఉన్నారు.

# హైస్పీడ్ ఇంటర్నెట్ కోసం బి.ఎస్.ఎన్.ఎల్ సేవలు సిద్ధం

**సబ్ డివిజనల్ ఇంజనీర్ చంద్రగిరి ప్రసాద్**



**జనగామ:నేటిధాత్రి:** భారతీయ ప్రభుత్వ రంగ సంస్థ భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ (బి.ఎస్.ఎన్ .ఎల్.) ద్వారా అతి ఎక్కువ వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను కల్పిస్తూ ఇంటర్ నెట్ వినియోగదారులకు మరిన్ని సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఇ. బి. అండ్ మార్కెటింగ్ విభాగం ఎస్.డి.ఇ. చంద్రగిరి ప్రసాద్ తెలిపారు. సాంకేతికంగా పురోగమిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో కావలసిన అవసరాల దృష్ట్యా గృహ, వ్యాపార సముదాయాలకు, విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలకు కావలసిన అతి వేగవంతమైన ఇంటర్నెట్ తక్కువ ధరలకు అందించేందుకు బి.ఎస్.ఎన్. ఎల్. సంస్థ అనేక నూతన ప్లాన్స్ రూపొందించినట్లు తెలిపారు. ఇంటర్నెట్ లీజ్డ్ లైన్స్ ద్వారా 300 ఎం. బి.పి.ఎస్. వరకు ఆప్టికల్ ఫైబర్ ద్వారా నేరుగా హై సెక్యూరిటీతో నగర మరియు గ్రామీణ ప్రాంతాలలో తెలంగాణా వ్యాప్తంగా ఎక్కడికైనా అందిస్తామని వివరించారు. అలాగే అవిభక్త వరంగల్ ఉమ్మడి జిల్లా లో కెబుల్, డిష్ టి.వి. ఆపరేటర్లు గ్రామీణ ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం కావాల్సిన డార్క్ ఫైబర్ ను కూడా తక్కువ ధరకు అందిస్తామని తెలిపారు. హైస్పీడ్ నెట్ సౌకర్యం, మరిన్ని వివరాల కోసం తన సెల్ నెంబర్ 9490124838 లో సంప్రదించవచ్చునని ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.

# మృతిని కుటుంబాన్ని పరామర్శించిన టి.జీవన్ రెడ్డి



**జగిత్యాల,నేటిధాత్రి:** పట్టణంలో విద్యానగర్ లో ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు కందుకూరి రాజయ్య అనారోగ్యంతో మరణించడంతో శాసన మండలి సభ్యులు టి.జీవన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాండ్ర సురేందర్ మరియు 12వ వార్డు కౌన్సిలర్ నక్క జీవన్ ఉన్నారు.

# అధిక ఫీజులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**కల్లూరి పవన్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి**



**వరంగల్ ,నేటిధాత్రి:** కరోనా విజరుంబిస్తున్న సమయం నుండి స్కూల్స్, కాలేజీ లేక ఆన్లైన్ క్లాస్ ద్వారా క్లాస్సెస్ చెప్పుతున్నారు కానీ కొన్ని కార్పొరేట్ విద్య సంస్థలు ఆన్లైన్ క్లాస్ ల పేరు మీద అధిక ఫీజు వసూల్ చేస్తున్నారు. అలాంటి విద్య సంస్థల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. రేపటి నుండి స్కూల్స్ ఓపెన్ అవుతున్న క్రమంలో విద్యార్థులను ఫీజు ల పేరు మీద ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలి అలాగే కరోనా వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా వెనుక బడడం జరిగింది కావున ప్రతి విద్యార్థులకు ఫీజు లలో రాయతి కల్గించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి స్కూల్స్, కాలేజీ లలో శానిటైజర్ ఏర్పాటు చేయాలి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ కుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్య శాఖ అధికారులను డిమాండ్ చేశారు

# బల్దియా ఆధ్వర్యంలో 900 మందికి భోజనం

- జల దిగ్బంధం నుండి 100 మందినిసురక్షిత ప్రాంతాలకు తరలింపు
- నగర మేయర్ గుండు సుధారాణి



**వరంగల్,నేటిధాత్రి:** వరద బాధితులకు మంగళవారం పునరావాస కేంద్రంలో 900 మందికి భోజనం అందజేసినట్లు నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. వారికి ఇబ్బంది కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బల్దియా పరిధిలో ఆయా ముంపునకు గురైన ప్రాంతాల సమీపంలోపునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు 900 మందికి మధ్యాన్నం, రాత్రి పూటల భోజనం బల్దియా సిబ్బందిచే అందించడం జరిగిందని చెప్పారు. అన్నపూర్ణ పునరావాస కేంద్రంలో ఉంటున్న 250 ఎన్ టి ఆర్ నగర్ కుటుంబాలకు, మైసయ్య నగర్, కాశికుంటా,ఎన్ ఎన్ నగర్, వాంబే నగర్ లోని బాధితులకు మొత్తం 900 మందికి ఇంటింటికి రెండుపూటలా భోజనం అందించామన్నారు. బల్దియా డిజాస్టర్ రెస్పాన్స్ టీం డి ఎఫ్ ఓ కిషోర్ నేతృత్వంలో ఎన్ ఎన్ నగర్, ఎన్ టి ఆర్ నగర్ లలో నీటి దిగ్బంధం నుండి 100 మందిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించామని మేయర్ అన్నారు. ..

# ఉప ఎన్నిక ఖర్చు అంతుకు చిక్కనిది

**టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఉప ఎన్నిక ఖర్చు పై ఆందోళన**

**డెస్క్,నేటిధాత్రి:** ఒకప్పుడు ఎన్నికలు నాయకుడు అంటే సేవ ప్రజలతో మమేకమై ఉన్న వ్యక్తులు రాజకీయ నాయకులుగా చట్ట సభల్లో ప్రవేశించేవారని నేడు పైసతో పరమాత్మ పైసా పెఖ్ తమాషా థేఖ్ అనే చందంగా సాధారణ ఎన్నికలతో బాటు ఉప ఎన్నిక అయితే మరింత దారుణంగా మారాయని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో ఉప ఎన్నిక ఖర్చు పై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు ఒక ఎత్తుఅయితే ఉప ఎన్నిక ఖర్చు మాత్రం అభ్యర్థులకు ఒక పరీక్ష మాదిరిగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెరసి హుజూరాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక జరగబోతున్న సందర్భంలో ఇప్పటికే అక్కడి ప్రజలు విశ్లేషకులు అంతు చిక్కని విధంగా చర్చించుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ ఉప ఎన్నిక చాలా ఖరీదైన ఎన్నికగా భావిస్తున్నారని అలాంటి ఎన్నికలు భవిష్యత్తు లో కూడా జరుగబోవని టీపీసీసీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ వ్యాఖ్యానిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. 70 వ దశకంలో ఉమ్మడి రాష్ట్రంలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఖర్చు కేవలం 20 వేల రూపాయలు కు మించి ఉండేది కాదని గుర్తు చేస్తూ గత ఎన్నికల అనుభవం తో 1972 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా జడచెర్ల అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దివంగత ఎన్. నర్సప్ప పోటీ చేసిన సందర్భంలో ఎన్నికలో గెలిచిన అనంతరం పలు సందర్భాల్లో సమావేశాల్లో నా ఎన్నిక ఖర్చు కేవలం 20 వేల రూపాయలు మాత్రమేనని తన ప్రత్యర్థి దాదాపు లక్ష రూపాయలని గుర్తు చేసేవారని సాదిక్ ఈ సందర్భంగా అప్పటి ఎన్నికల ఖర్చును గుర్తు చేశారు. నేటి ఎన్నికల్లో 20 వేల రూపాయలు రెండు రోజుల టిఫిన్ టీ ఖర్చులకు సరిపోవని గుర్తు చేశారు. అలాంటి అభ్యర్థులు చట్ట సభల్లో వెళ్లి ప్రజలకు సేవతో బాటు అభివృద్ధి చేసి చూపారని పేర్కొన్నారు. నేడు అభ్యర్థుల ఖర్చు 20 వేల రూపాయల మాట అటుంచి దాదాపు 20 కోట్ల రూపాయల నుండి 50 కోట్ల వరకు ఖర్చు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బు ఉన్న వారికే అధికారం చుట్టం అయిందని అభిప్రాయ పడ్డారు. ఉదాహరణకు నేనే అనుకుందాం రాజకీయంగా తనకు నచ్చిన పార్టీ పట్ల సేవలు అందిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు తన వంతుగా పార్టీ కు సేవలు అందిస్తూ ఎదో ఒక రాజ్యాంగ బద్ద పదవికి పోటీ చేసినట్లయితే తట్టుకోగలమా మహా అయితే అప్పో సప్పో చేసి ఎదో ఉన్నది అమ్మితే పది లక్షల వరకు ఖర్చు చేయగలం అంతే గాని దానికి మేము అందుకోగలమా అని సాధ్యం కాని విషయంగా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలంటే బీద వారు సాహసం చేయలేరని ఉప ఎన్నిక చాలా ఖరిదైనిగా భావించవచ్చుఅని పేర్కొన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.

**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999